"సామరస్యం"

(అస్పృశ్యతా నాటిక)

అంతటి నరసింహం ఎం. ఏ.,
(ఆంధ్రోపన్యాసకులు-ప్రభుత్వకళాశాల, రాజమండ్రి.)

పబ్లిషరు
మలిశెట్టి రామకృష్ణ
కోడూరు. (కడపజిల్లా)

మొదటి ముద్రణ
అక్టోబరు 1959

శ్రీ కొండపల్లి ముద్రాశాల,
రాజమండ్రి.



అహింసామూర్తి

గాంధీజీకి

పాత్రలు

మంగపతి:— భూస్వామి, గాంధీ అనుయాయి

మహేశ్వరరావు:— మంగపతి కొడుకు M. A. చదివాడు

రంగారెడ్డి:— పక్కవూళ్లో భూస్వామి. M. L. A.

రాజారెడ్డి:— రంగారెడ్డి కొడుకు

నౌకరు:—

కామేశ్వరరావు:— కరణం, కులవాది.

మల్లప్ప, యల్లప్ప — హరిజనులు

మహాలక్ష్మి:— హరిజన బాలిక, మంగపతి పెంపుడు కూతురు.

కల్యాణి:— కరణం కూతురు. మహాలక్ష్మితోపాటు ఇంటరు పరీక్ష వ్రాసివస్తుంది.

ఒక టప వర ంగం

[మంగపతి యిల్లు. ఎంతో ఫాషనబుల్‌గా వుంటుంది. మేడమీదగది. గోడలు శుభ్రంగా వుంటాయి. మంగపతికి ఎదురుగా గోడమీదనైన గాంధీగారి చిత్ర పటం వ్రేలాడుతూ వుంటుంది. టేబుల్ మీద దంతపు బుద్ధ విగ్రహం ఒక అందంగా యిమిడి వుంటుంది. మంగపతి, మహేశ్వరరావు, మహా లక్ష్మి కూర్చొని వుంటారు. మహాలక్ష్మి (To the women) అను టి ఠాగూర్ అనే గ్రంథం పుస్తకం చదువుతూవుంటుంది. అప్పుడప్పుడు టప్పాటి మహేశ్వరరావు ట్రుసు చేసిన ఒక కాగితం చదువుతూ వుంటాడు]

మంగ:- ఇంతే యిప్పుడు చదివి గుమాస్తాగిరికి రమ్మంటున్నారు గాబోలు !

మహే:- నిరుద్యోగసమస్య నానాటికీ ప్రబలి పోతున్నది నాన్నా.

మంగ:- ఎందుకు కాదమ్మా ! ప్రతివాడూ ఉద్యోగం కోసమే చదువు తాడాయె ! చేసే పని చెయ్యడానికి నామోషీ ఆయె ! పైగా పట్నవాసం కావాలాయె ! నిజంగా చదువు యొక్క లక్ష్యం వుద్యోగం చెయ్యడమే అయితే, ఇక చాలు. ఈ స్కూళ్ళు, కాలేజీలు మూసెయ్య వచ్చు.

మహే:- అంటే !

మంగ:- అంటే యేమున్నది ? ప్రజాస్వామ్యంలో ప్రతివాడికీ చదువుకొనే హక్కువుండాలా ! ఆ ప్రతివాడూ వుద్యోగ దృష్టివదిలిస్తే, అందరికీ వుద్యోగాలు దొరక్క పోతాయి ? చదువుకొన్న వాళ్ళందరికీ సర్కారికి యేం చేతనౌ,

ఒకరో, ఉద్యోగులు కావడానికి పిలుస్తున్నది గాని అందరూ కావడానికి వీలెక్కడున్నది.

మహే:- తప్పంతా యీ విద్యావిధానంలో వున్నదినాన్నా! అసలీ చదువు గుమాస్తాగిరికోసం పెట్టిందేగా!

మంగ:- అవునవును! ఆడలేక మద్దెలవాడి మీదపడి మొత్తుకున్నాడట యెవడో! ప్రతివాడూ విద్యావిధానాన్ని తప్పు పట్టడమే యీనాడు! ఇందులో లోపమున్నదని వొప్పుకుంటాను. అయితే చదువుకున్న ప్రతివాడూ ఉద్యోగ దృష్టివహించాలని యెక్కడుంది.

మహే:- లేకపోవచ్చు. అయితే అది అంతే అవుతున్నది. మరి, వుద్యోగం కోసం ప్రాకులాడక వూరికే యిళ్లలో కూర్చుంటారా గోళ్ళు గిల్లుకుంటూ!

మంగ:- వూరికే యెందుకు కూర్చోవాలి. దేశంలో యెన్ని పనులు లేవు? చేసేవాడికి పనులే తక్కువా? ఏం, వ్యవసాయం చేయకూడదూ?

మహే:- చెయ్యొచ్చు కాని, చేతగాదుగా! పైగా అందరూ యెగతాళి చేస్తారు. ఈ యింగ్లీషు మ్యానొచ్చి పని చేస్తున్నాడింకేమిరా యెంతైనా పంటే అని!

మంగ:- నవ్వుతారని మనపని మనం చేసుకోకుండా వుంటామూ?

మహే:- ఎన్ని చెప్పినా చదువుకున్నవాళ్ళు పనులు చెయ్యలేరు నాన్నా!

సుశీ:- చేసుకోకపోతే ఇక చేసే వాళ్ళెవరున్నారు? ఇది వరకంటే కొంత వరకూ సోమరిపోతుల కథసాగింది. ఇక సాగదు. ప్రజాస్వామ్యపు రోజులివి. ప్రతివాడికీ స్వాతంత్ర్యం, సమత్వం, కావాలనే రోజులివి. ఒకరి కొకరు దాస్యం చేసే రోజులు పోతున్నాయి. అందుకే ప్రతి వ్యక్తీ, స్వీయశక్తిపై ఆధారపడాలి. వ్యక్తికి ఏమేమి అవసరమో అన్నీ తానే చేసుకొనే స్థితి రావాలి.

మహేం:- పల్లెల్లో ఇంకా అంత జాగృతి రాలేదు నాన్నా!

మంగ:- అందుకే పల్లెలకి విద్యాధికులు రావాలి. గాంధీజీ ఏమన్నారో తెలుసా? విద్యాధికులైన యువకులంతా గ్రామాలకు తరలాలని, గ్రామ జీవితాన్ని పరిశుద్ధం చేయాలని! అప్పుడే మనకు సిసలైన సమత్వంవస్తుంది!

మహా:- విద్యాధికులే, కులతత్వంతో, అసమత్వ భావాలతో వస్తూవుంటే, వాళ్ళు వచ్చి చేసే దేమున్నది నాన్నా యిక్కడ!

మంగ:- నీవు చెప్పిందాంట్లో సత్యం లేకపోలేదమ్మా! మీ కాలేజీల్లోనూ, స్కూళ్ళల్లోనూ, ఉద్యోగుల్లోనూ, యీ కులతత్వం వెర్రితలలు వేస్తున్నదని నాకు తెలుసు.

మహా:- అదేగాదు! విద్యా నాగరికతలు పెరిగే కొద్దీ, యీ కులగర్వాలు పెచ్చు పెరుగుతున్నాయి నాన్నా! మొన్న నేమూ [illegible] [illegible] [illegible] బస్సులో వస్తున్నాం. [illegible] [illegible] [illegible]

లాగా కనిపించింది. ఆమె ప్రక్కనున్న ఇద్దరు అనాగ రిక స్త్రీల నుద్దేశించి "మా రెడ్డెమ్మ" అన్నారు. అం దులో ఒకామె మెడ నిక్కబెట్టి "మేం రెడ్లం" అంది. అది విని ఆమె నవ్వుకుంది. ఇదివరకైతే మేం కాపోళ్ళం అనేవాళ్ళు. చూశావా నాన్నా యీనాటి పల్లెటూరివాళ్ళల్లో కూడా. యీ మార్పు వచ్చిందంటే యిది విద్యాధికులవల్ల సంక్రమించిందే నంటావా? కాదంటావా? స్కూళ్ళ రిజిస్ట ర్లల్లో, కాలేజీ రికార్డుల్లో, 'కులం' అనే చోట యింతవరకు మాదిరి కాకుండా 'రెడ్డి' 'కాపు' అని యిట్లా వ్రాస్తున్నారు. ఈ కుల గర్వం, ఈ మనస్తత్వం యింకా ఎంతగా [illegible] తలలు వేస్తాయో మరి !

మంగ:- నిజమే నాన్నా! పల్లెటూళ్ళల్లో కూడా ఆ ధోరణులు బాగానే వ్యాపిస్తున్నాయి. ఇదివరకంతా పిచ్చయ్య అనే వాడు, ఈనాడు పిచ్చిరెడ్డి అనో, పిచ్చయ్యనాయుడు అనో పిచ్చయ్య చౌదరి అనో, పిచ్చయ్యశాస్త్రి అనో దస్కత్తు చేయటం యెక్కువౌతున్నది. అంతేకనే కులాన్ని సూచించే పేరు ప్రక్కన వుండ కూడదని ప్రభుత్వం శాసించాలంటు న్నాను. అందుకనే గ్రామజీవితాన్ని సంస్కరించడానికి విద్యాధికులు కావాలంటున్నాను.

మహా:- మళ్ళా, ఆ విద్యాధికు లెవరు నాన్నా !

మంగ:- ఏమిచేయాలన్నా విద్యాధికులే చేయాలమ్మా. నా అర్థం ఏమిటంటే, స్వార్థం, స్పర్థ, యిత్యాది భావాలు ఇంకా అలవడకముందున్నట్టి విద్యాధిక యువకులన్నమాట.

మహా:- అందమైన మనస్సు దివ్యలోకంగా వుంటుందా నాన్నా!

[కల్యాణి మేడమెట్లు ఎక్కి వస్తూ]

కల్యా:- అందమైన మీ మనస్సు యిల్లాగే వుంటే (ఇంతలో మంగపతిగారిని చూచి నాలుక కరుచుకొని) నమస్కారమండీ.

మంగ:- రామ్మా! కూర్చో! వచ్చి చాలాసేపయింది కదా, యింతవరకూ యిక్కడికి రాలేదేమి?

కల్యా:- (మహాలక్ష్మి ప్రక్క కూర్చుంటూ) ఏదో యింట్లోనే వుండిపోయానండి.

మంగ:- పరీక్షలకు బాగా వ్రాశావమ్మా.

కల్యా:- బాగానే వ్రాశానండి. అయితే మీ అమ్మాయిలాగా మార్కులు రావులెండి.

మహా:- అబ్బ! నేనేగాదు రాత్రంతా మేలుకొని చదివేది!

కల్యా: నీమాదిరి నేనంతా బట్టీపట్టలేనుగా.

మహా:- మీరంతా బట్టీరాయుళ్ళే!

కల్యా:- అవునవును! తమరి గారి తెలివియున్నట్లు మాట్లాడుతున్నారు. అందరూ మేల్కొన్నప్పుడు నిద్రపోయేదీ, అందరూ నిద్రపోతున్నప్పుడు లేచి చదివేదీ!

మంగ:- ఆ దేవమ్మ సంపాదించింది! అటువంటివాళ్ళే సంఘానికి మేలు చేయగలుగుతారు.

(ఇంతలో బయటనుండి "అయ్యగారూ" అని నౌకరు కేకపెడుతున్నాడు. మంగపతి వెళ్ళిపోతాడు)

కల్యా:- (మహేశ్వర్ వైపు చూస్తూ మందహాసం చేస్తూ) పోనీండి మీరు చేసే మేలు సంఘానికి!

మహే:- ఏదో! ఉడుతకుడుతాభక్తి!

కల్యా:- అంతవినయం అక్కర్లేదులెండి. కాస్త చెప్పండి విని తరిస్తాం.

మహే:- తెలిసినవాళ్ళకు చెప్పడమెందుకు?

కల్యా:- అబ్బే, తెలీదే!

మహే:- అవున్లే! పిల్లి కళ్లుమూసుకొని పాలు తాగుతూ తన్నెవరూ చూడడంలేదనుకుంటుందట!

కల్యా:- నాకు తెలిసినంతలో [illegible] చేసే ఘన కార్యం. ఆదర్శం, ఆదర్శం, అంటున్నారుగా! కులాంతర వివాహం చేసుకుంటారా. అందుకేనా (మహేశ్వర్ వైపు చూస్తూ నవ్వుతుంది)

[మంగపతి, కరణం, వస్తారు. కల్యాణిమాటలువిని కరణం కోపపడ్డట్టు కనిపిస్తాడు. ఆమె కూర్చున్న స్థానమువైపు చురచురా చూస్తాడు. హఠాత్తుగా వారి రాకనుచూచి కల్యాణి గాభరాగా లేస్తుంది, మహేశ్వర్‌కూడా లేస్తాడు, ఇద్దరూ గబగబా వెళ్ళిపోతారు.]

(కరణం నశ్యంపీల్చి, దగ్గి, చీది, [illegible])

కర:- చూడండి! [illegible]. వాడికి సుశాస్త్రి ఇంటిప్రక్క [illegible] వాలట!

అక్కడ ఇల్లుకడతాడట! ఇది చూడండి. ఇది సుబ్బుడి దరఖాస్తు. వాడికి, మన పురోహితుడింటికీ సుబ్బానాయుడింటికీ మధ్యవుండే గ్రామస్థలం కావాలట! ఏమిటండీ యీ విడ్డూరం!!

మంగ:- ఇందులో విడ్డూరమేముందండీ!

కర:- (ఎగాదిగా చూచి) విడ్డూరంగాదూ! గవర్నమెంట్ వారేమో, పాపమని యీ మాలమాదిగిలకు యిండ్లస్థలాలు ఇస్తామంటుంటే- ఎక్కడో దూరంగా కోరకుండా, బాపనిండ్ల పక్కనా, గ్రామ తులిండ్ల పక్కనానా కోరేది!

మంగ:-అందులో తప్పేముంది కామేశ్వర్రావుగారూ.

కర:- (కాస్త కోపంగా) తప్పులేదా? అంతకంటే తప్పు గావాలా? తాకడానికి కూడదు పీలుకాని మాలముండా కొడుకులను అంతఃపురంలో వుంచకుండా పోనీ పాపం అనేటప్పటికి అంతా గాం తెమ్మనుకోర్కెల్లా......

మహే:- (అడ్డొచ్చి) ఎందుకండీ అనవసరంగా నోరుపారేసుకుంటారు.

కర:- నాది నోరు పారేసుకోవడమా? వాళ్ళు కోరేది న్యాయమా?

మహే:- న్యాయమే మామగారూ.

కర:- మీరంతా ఇట్లా మాట్లాడుతూ వుండబట్టే వాళ్ళీవిధంగా చేస్తున్నారు! లేకపోతే వాళ్ళు కిట్లాంటి దరఖాస్తులు పెట్టడానికి గుండెలున్నాయా? ఇంతకాలంగా ఎప్పుడైనా

చూశావా? నడక విన్నావా? ఈనాటి పురి లంకే చూచుకోనేవాళ్లంతా యీ ఆటలాడుతున్నారు! గ్రామంలో చిన్నా పెద్దా భయం అప్పుడే నశించింది? గొప్ప, కొంచెం, అన్నభావం ఏనాడో పోయింది! ఎక్కడో పడివుండిన మాలా మాదిగలంతా ధిక్కరించే కాలం వచ్చింది.

(రాజా కత్తి చకచకా పైకి ఎత్తుతాడు)

రాజా:- నోర్మూయ్!

(అందరూ స్తంభీభూతులై నిల్చిపోయి చూస్తుంటారు)

కర:- నన్ను నోరుమూయమంటావా నువ్వు?

రాజా:- అవును! నిన్నే!

కర:- నువే ముయ్!

రాజా:- ఇదిగో, నేనే మూస్తున్నాను (కరణం నోరు మూయబోతాడు)

మ పే:- (ఆపి) రాజా! ఏమిటిది?

రాజా:- ఏమిటా? ఈ వ్యాఘ్రాలపట్టే, నుంచితే, బోనులో వేయాలి. రెండేండ్లనుంచీ చూస్తున్నాను యీ కరణాల కతలన్నీ! బీదా బిక్కీ విషయంలో, అంటరానివాళ్ళ విషయంలో పిళ్ళుమాపే దౌష్ట్యం యింతా అంతా కాదనుకో! ఈ పల్లెటూళ్ళల్లో పిల్లగిత్త కదురుందా? పిల్లాడించే ఆటగా, పాడించే పాటగా ఇంతవరకూ సాగుతూ వుంది.

కర:- చూస్తున్నారా యీ దౌర్జన్యం! చిన్నా పెద్దా కూడా లెక్కించకుండా——

రాజా:- ఎవరు చిన్నవాడు! నీవా నేనా! వయసు వున్నంత మాత్రాన పెద్దవాడివా నువ్వు? స్వార్థపరత్వం, క్రూరత్వం, నీచత్వం, నిర్దాక్షిణ్యత్వం—ఎన్ని దుర్గుణాలుండాలో అన్నీ వున్న నీవు పెద్దవాడివా? సైగా పెద్దా చిన్నా అని మాట్లాడతావా.

మంగి:- (స్వభావసిద్ధము మనసు వున్నదన్న భావాన్ని ప్రకటిస్తూ) రాజా! ఏమిటది? ఇంత తొందర పడతావేమి?

రాజా:- నేను తొందరపడడానికి కారణం మీకు బాగా తెలుసు! ఈ రాక్షసుడు నాకున్న స్వదేశాన్ని ఘోరంగా మారుస్తూంటే లేపగొట్టుకున్నాం! ఏం చేశాడో తెలుసా? ధనమంతా హరిజనుల చేత భూముల కోసమూ, యిండ్ల స్థలాల కోసమూ, దరఖాస్తులు పెట్టించి ఎన్నో కాలమైంది? సంవత్సరం దాటిపోతే! ఇంతవరకూ వచ్చాయా? రాక్షసుడు చేస్తున్న పాపాల్ని ఈ గ్రామమూ, మా వాళ్ళూ, మరి కొంతమంది ప్రజలూనూ! ఘోరమైన రాక్షసుడు వీడు అని నే సంపాదించాను ఆగానో మీకు తెలుసు! ఇప్పుడు ఈయన చూపిస్తున్న దరఖాస్తులు పెట్టించిన సంగతి మరేంటి! అప్పటినుంచీ యీ గ్రామం వృద్ధి పొందుతున్నదా! మా నాన్నను తప్పించేశాడు! నాకు నమ్మకమింపులేదా ఫిర్యాదు పెట్టించాడు! ఈనాటి వరకు తెలుసా

ఈయన మానాన్న దగ్గరికొచ్చి [illegible]

మా నాన్న చేతా, రామయ్య నాయుడిచేతా, మరికొందరి చేతా దరఖాస్తులు వ్రాయించాడు! నేనట్లా జరగడానికి వీలులేదన్నాను! కాస్త వాగ్వాదం జరిగింది! ఇవంతా మనమందరం కలిసి చేస్తున్న పనులనీ, అందుకు మనల్నం దర్నీ మందలించాలనీ యీ ప్రబుద్ధులంతా అనుకున్నారు! వెంటనే యీ కరణం యిక్కడికొచ్చాడు! నేనూ వెంటనే బయలుదేరాను.

మహే:- ఓహో! వీళ్ళంతా మనల్ని మందలిస్తా రన్న మాట!

కర:- మంగపతిగారూ! చల్లకొచ్చి ముంత దాచుకోడ మెందుకు? వచ్చినపనేదో చెప్పేస్తున్నాను. స్పష్టంగా చెప్పాలంటే మీరిట్లాంటి గ్రామసంక్షోభాన్ని కలిగించే కార్యాలు చేయవద్దు.

మంగ:- మేము చేసేపనులు గ్రామ సంక్షోభాన్ని కలిగిస్తు న్నాయా?

కర:- అవును! ముమ్మాటికీ!

మంగ:- దారిద్ర్యాన్ని నిర్మూలించండీ అంటే-సమత్వంతో బ్రదకండీ అంటే-అది సంక్షోభ కారణమా?

కర:- ఇంతవరకూ ఒడుదుడుకులు లేకుండా వుండిన గ్రామ జీవితం, యీనాడు మీ బోటివాళ్ళవల్లనే సంక్షుభితమై పోతున్నది!

సుశీ:- ఎందుకా సత్యాగ్రహమా?

కర:- కాకపోతే మరేమిటి? ఏనాడన్నా మాబోటి మోటుగాళ్ళు మా యిళ్ళల్లో వాపుకున్నా వచ్చారా? ఈ నాడు మీ ఆసరా ఎవరూ కోరకపోయినా లెక్కించకుండా తిరుగుతున్నారు. ఏనాడన్నా నోరువిప్పి మాట్లాడారా? ఈనాడు ఏమేమో కావాలని కోరుతున్నారు! వాళ్ళుకూడా హక్కులు, స్వాతంత్ర్యం, సమానత్వం అని ఊరేగుతున్నారు. అసలే ఇస్తే వాళ్ళ పట్టుపగ్గాలుంటాయా?

సుశీ:- అధికారమంతా చేయాలని వుందా మీకు?

కర:- అవును! మా గొంతుల్లో ప్రాణాలుండేదాక మేం దీని కాపాడతాం! ససేమిరా కానివ్వం?

సుశీ:- మీరూ పుట్టినట్లు వాళ్ళు పుట్టలేదా?

కర:- పుట్టలేదు! అది వాళ్ళకర్మ!

సుశీ:- మీ పిల్లలవలెనే వాళ్ళ తల్లులుకూడా తొమ్మిది నెలలు మోయలేదన్నారా? లేకపోతే మీ తల్లులు మరి నాలుగు నెలలు ఎక్కువ మోశారా?

రాజు:- ఆగవోయ్ సుశీల! పిల్లికేలాంటి బోధన లెక్కవు! (కరణంతో నవ్వు ముఖం) ఏమండీ కరణం మహాశయులూ! నమస్తే! మీలాంటివాళ్ళ మాటలు, చేష్టలు. ఇక సాగవు! సాగనివ్వము! వారిలో పడ్డారా, సరే, లేదా, మీరూ వారిలో పడతారు!

కర:- (మంగపతి నుద్దేశించి) మీలాంటి యువ దౌర్జన్యపు మూర్ఖులు! దౌర్జన్యంతో మీరు సంస్కరణాన్ని ప్రవేశ పెడతారా? ఆ దారిలో వచ్చే స్వాతంత్ర్యం, సమత్వం, కలకాలం వుంటాయా?

రాజా:- ఓ! భేష్‌గా వుంటాయి! మంచిని నాటడం తీపిగా వుంటుందా? బలవంతాన్నే ప్రయోగించాలి. లేదా ప్రయోగించాలి. బలవంతంగా వెళ్ళినా అది నాటాన్ని సాధనం చేస్తున్నది!

కర:- హృదయ పరివర్తనను తెచ్చే సంస్కరణ కలకాలం వుంటుందిగాని బలప్రయోగంవల్ల వచ్చేది శాశ్వతంగా వుండదు.

రాజా:- సంస్కరణప్రియులు మాట్లాడినట్లు మాట్లాడతా వెందుకు? ఈకుతర్కపు మాటలు చాలా విన్నాంలే! ఒక విషయం ఈ నాడు నేర్చుకో! సంస్కరణ ఏ రూపంలో వచ్చినా కలకాలం వుండదు. కొంతకాలం పోగానే కొత్తసంస్కరణ అవసరమౌతుంది.

కర:-నీవు వెయ్యి చెప్పినా ఆ సమత్వం రాదు. రావడానికి వీలులేదు. అది ప్రకృతికి విరుద్ధం.

రాజా:-ఎప్పుడూ గాదు. అది వచ్చి తీరుతుంది.

కర:-అందరమూ ఒకటే అయితే సంఘం ఎట్లా నడుస్తుందీ అంట!

రాజా:-ఏం, ఎందుకు నడవదు?

కర:—అంతరంగం అంటారు మరి—అదే మా సేవా ధనమా?

మంగ—అట్లా వారకండి! అంటే, కొందరు అందాల మొక్క-
జొన్నకు ప్రసారిస్తున్నారు! మరికొందరు అందలాలు
ఎక్కుట్లకు ప్రసారిస్తున్నారు! అంతేనా?

కర:—అంతే!

మంగ:—అట్లె చెప్పు! అందరూ ఒకటిగానే పుట్టారు. అట్లా
పుట్టలేదని అంటారా, ఎవరూ ఒప్పుకోరు! వాళ్ళ చేత
అందలాలు మోయిస్తున్నదే యీ మాసేవాళ్ళు వదలి
పెట్టారు.

కర:—అయితే వాళ్ళను అందలాల్లో కూర్చోబెట్టి మా చేత
మోయిస్తారన్నమాట! కానీండి చూద్దాం!

(కరణం నిష్క్రమణ)

మున:—అదేమిట్రా! అట్లా మాట్లాడ్తావ్ కరణాన్ని?

రామ:—నేను [illegible]! నాదగ్గర [illegible]పోతాను!
[illegible] చెప్పాలి [illegible] నా చేతిలో. ఇంకా
[illegible] వున్నాయి! [illegible]! లేకపోతేనా.....

మంగ:—[illegible]? [illegible] యింకా మారిపోతున్న
[illegible] అజ్ఞానంగా ప్రవర్తి
స్తున్నారో!

రామ:—మార్చారు, [illegible] మార్చారు! చేసేపని చేస్తే [illegible]
మార్చారు. [illegible]. [illegible] తాలుకు [illegible] కాదు
[illegible]?

మహే:—అంటే, సముగ్రత్వం!

రాజా:—దౌర్జన్యంగా కాదోయ్! గాంధీయమార్గంలో నే. మనం ఒకటొకటే వరసగా చేస్తాం. మన బావుల్లో రేపే హరిజనుల్తో నీళ్ళు తోడిస్తాం. మనం వెంటనే దేవాలయాలూ అవన్నీ తిప్పుదాం. మనప్రాంతాల్లో ఎన్నెన్ని ఖాళీ స్థలాలున్నాయో, ఆస్థలాల్లో వాళ్ళ కిండ్లు కట్టించి యిస్తాం. మన యిండ్లల్లో నీళ్ళు చేదడమూ యిప్పించి పనుల్లో హరిజనుల్ని ప్రవేశపెడదాం. వాళ్ళకు తలా యింత నేలగా లయినా భూము లొచ్చేటట్లు చేస్తాం. ఆ భూములు వ్యవసాయానికి యోగ్యంగా తయారయ్యే స్థితికొచ్చే వరకూ గవర్నమెంటువాళ్ళు సాయం చేసేటట్లు చేస్తాం.

మంగ:—అదే! అదే! అన్నిటికంటేనూ ముఖ్యం! నీళ్ళందరూ భూకామందులు కాబట్టేగదా, యీ స్వాతంత్ర్యమూ, ఈ గౌరవమూ! ఆ భూములు లేకపోబట్టే యీ హరిజనులకు నీచజీవనం! కాబట్టి సాధ్యమైనంతవరకు భూకామందులు అయితేనే, స్వేచ్ఛా జీవనం చేయగలరు. అసలు సేద్యం చేసేవాళ్ళకు భూములు లేకుండా పోవడం శోచనీయంగాదూ!

రాజా:—మహేష్! ఇక వస్తా! రేపే మాయింటిముందున్న బావిలో హరిజనులచేత నీళ్ళు తోడించాలి. రేపు సాయంకాలం అయిదుగంటల కందరమూ అక్కడ కలుద్దాం.

మహే:—హరిజనులందరూ వస్తారంటావా?

రాజా.—సరే వాలేసుకో! ఇప్పుడెప్పుడే చేమన్పుకొస్తున్న మనశిష్య వర్గం వుందిగా! వాళ్ళ సాయంతో నడిపిద్దాం.

మంగ:—శుభం.

(తెర పడును)

—♦—

రెండవ రంగం

[మంగపతి ఇల్లు ముంగిట వసారాలో అటూ ఇటూ ఆలోచిస్తూ పచార్లుచేస్తూ వుంటాడు. సాయంకాలం 5 గంటలు దాటివుంటుంది. నౌకరు పరిగెత్తుకు వచ్చి తొందరగా మాట్లాడే కంఠంతో]

నౌకరు:—అయ్యగార్లా, అయ్యా! రెడ్డోరి బాయికాడ పెద్దగోల జరుగుతా వుండాదంట! ఒక పక్కన రాజారెడ్డి, యింకొక పక్కన కరణమూ పెద్దగా వాదించుకుంటూ వుండారంట! ఆపక్కనుంచీ యీపక్కనుంచీ జాగర్త, తంతాం, కాసుకో......

మంగ:—అర్థమయిందిలే వాగదా! అసలు రంగారెడ్డి అక్కడున్నాడటనా?

నౌకరు:—లేడట!

మంగ:—లేడా (ఆలోచిస్తున్నట్లు నటిస్తాడు)

నౌకరు:—దొరగార్లా! అర్జెంటుగా పోతేనే!

[రంగారెడ్డి ప్రవేశం]

రంగా:—ఏం మంగపతీ! మా వేలితో మా కన్నే పొడవడానికి చూస్తున్నావా?

మంగ:—అంటే?

రంగా:—దాని అర్థం నీకు తెలుసు!

మంగ:—అదేదో వివరంగా చెప్పు నీనోటితోనే.

రంగా:—మావాడితో పాటు మాలవాళ్లనంతా మాయింటిపైకి తోలి నువ్విక్కడ కూర్చున్నావన్నమాట?

మంగ:—నేను తోలడమేమిటి?

రంగా—మా రాజానే ఆపని చేశాడంటావు!

మంగ:—మావాడు కూడా కలిసివచ్చాడు!

రంగా:—మీతో కలిసేవాడు భ్రష్టుపట్టాడు. వాణ్ణి సాధనంగా చేసుకొని మమ్మల్నికూడా భ్రష్టుపట్టించాలని చూస్తున్నావు!

మంగ:—(నౌకరుతో) ఒరేయ్! నీవు అర్జంటుగా వెళ్ళి నేనూ రంగారెడ్డీ వస్తున్నామని వాళ్ళతో చెప్పు! కాసేపు ఆగమను. (నౌకరు వెళ్తాడు) (రంగారెడ్డివైపు తిరిగి) కూర్చో రంగారెడ్డీ! కూర్చొనిమాట్లాడు. మంచినీళ్లేమయినా కావాలా?

రంగా:—అక్కర్లేదు! కూర్చోడానికిరాలేదు! ఆ వ్యవహారాన్ని కాస్త అదుపులో పెడతావని యిక్కడికివచ్చాను.

మంగ:—నీవు పెట్టలేవా?

రంగా:- ఔన్నగలను. అయితే సర్వవసానం భిన్నంగా వుంటుంది.

మంగ:- నే [illegible] చెప్పాల్సివుంటావు?

రంగా:- వాళ్ళను ఆపాలంటాను.

మంగ:- అంటే హరిజనులను [illegible] ముందు బావినుండి నీళ్ళు [illegible] అవమానిస్తావు. అంతేగదా?

రంగా:- అవును!

మంగ:- రంగారావ్! నీవు గాంధీ నామాంతర సత్యాగ్రహివే! [illegible] వాడివే! [illegible] వుప దేశాల స్వయంగా [illegible] వాడివే; [illegible] సమత్వం, అంటూ ఉపన్యాసాలిచ్చినవాడివే. దేశభక్తుడివి చూసుకొని ప్రస్తుతం (యం. యల్. ఏ.) [illegible]! అయితే హరిజనులు చేసుకున్న [illegible] నీరు [illegible] నీకు. అంతేగదా?

రంగా:- ఆ [illegible] అవసరం మంగపతీ! జీవితంలో [illegible] వాతావరణాన్ననుసరించి మారుతుండాలి.

మంగ:- అది [illegible] కాదు.

రంగా:- అదే [illegible] లేని జీవనానికి తారక మంత్రం!

మంగ:- కాదు! వాతావరణం కలుషితం అని తెలిసికూడా, [illegible] చేసుకొని [illegible] లేని పరిశీలనం. మంచేదో, చెడ్డేదో తెలిసికూడా [illegible] లేని కృపణత్వం. సమత్వం [illegible], అసమత్వం [illegible] తెలిసికూడా అసమత్వాన్ని [illegible].

రంగా:- ఔను మంగపతీ! నేను నీ ప్రసన్నాన్ని పొందడానికి రాలేదు. ఆ వ్యవహారాన్ని నీ చేత అదుపులో పెట్టించాలని వచ్చాను.

మంగ:- అది నేనెట్లా చేస్తాననుకున్నావు రంగశెట్టీ? ఆదర్శాలు ఆచరించడంలో మనకిద్దరికీ తేడా వున్నదని మొదట్నుంచీ నీకు తెలుసు! ఆ గాంధిమహాత్ముడు ఆదేశించిన ఆచరణ సాగించడానికి యువకులు పూనుకుంటే మనం వెళ్ళి అడ్డుకట్టడమా?

రంగా:- సంస్కరణకు గూడా సమయమూ, స్థానమూ కలిసి రావాలి.

మంగ:- ఏం, ఇప్పుడు కలిసిరాలేదా?

రంగా:- మన అజ్ఞానులింకా సంస్కరణను అర్థం చేసుకొనే స్థితిలో లేరు.

మంగ:- వాళ్ళంతా అర్థం చేసుకొనే స్థితిలోవుంటే నీ సంస్కరణ యింకెవరికోసం?

రంగా:- కాకపోతే చెవిటివానిముందు శంఖమూదినట్లు అవుతుంది.

మంగ:- చెవిటివాళ్ళు కానప్పుడు! ఆ శంఖారావం హృదయ కుహరంలో స్పందన కలిగిస్తుంది, అవునా?

రంగా:- అవును మంగపతీ! [illegible] మనకున్న గౌరవాన్నీ, సుఖజీవనాన్నీ, అధికారాన్నీ ఎట్లా వదులుకోడం! మనలో మనమాట! పిల్లలకు స్వాతంత్ర్యమిస్తే మన నెత్తికెక్కి నాట్యం చెయ్యరూ?

మంగ:— ఇతరులను సమానత్వంతో సమస్థాయిలో చూచి నంతమాత్రాన గౌరవానికి లోటురాదు రంగారెడ్డి! అప్పుడే గౌరవం యినుమడిస్తుంది?

రంగా:— నువ్వు వెయ్యి చెప్పు. సమదృష్టి వుంచే స్థానంలో వాళ్ళ నుంచి అందర్నీ గుర్తించుకోగాని చెప్పినమాట వినరు?

మంగ:— వాళ్ళని గుర్తిస్తూ వుంచుకోడానికి మనకేం అధికారముంది? ఆ హక్కు మనకెవరిచ్చారు?

రంగా:— మానవజన్మ ఇచ్చింది!

మంగ:— ఈ జన్మను పురస్కరించుకోనేగదా మన సమాజంలో హెచ్చుతక్కువలు ప్రవేశించి పిశాచాల్లాగా పట్టుకొన్నాయి! జన్మ మనచేతుల్లో లేదు. అది కేవలం దైవం. మనం ఆ నాలుగు గోడల మధ్య పుట్టాం అనుకో! అప్పుడు ఈ అగ్రకులాభిమానుల అహంకారాన్ని చూచి ఎంత దుఃఖం చేస్తావో ఆలోచించు! నీవు కోరి యీ కులంలో పుట్టలేదుగదా! నేను కోరి యీ కులంలో పుట్టలేదుగదా! ఆ కరణము కోరి ఆ కులంలో పుట్టలేదుగదా! ఏదో ప్రమాదవశాత్తుగా కలిగి జన్మకు ప్రాధాన్యం యిచ్చి హెచ్చుతక్కువలు పాటించడం అజ్ఞానం గాదా!

రంగా:— జన్మ దైవమని నేననుకోను. అది పూర్వజన్మకర్మను బట్టి వస్తుంది.

మంగ:— అవన్నీ మనం యిచ్చుకుంటున్న విలువలు రంగారెడ్డి! "ఒక కులం ఎక్కువ" అన్నది మనకు మనం యిచ్చుకున్న

విలువ. "ఫలానా కులం ఎక్కువ, ఫలానా కులం తక్కువ, ఫలానాకులం ఫరవాలేదు" అన్నదిగూడా మనము ఇచ్చుకున్న విలువలే! "మాలామాదిగలు అంటరానివారు" అన్నదిగూడా అటువంటిదే! అంతేగాని, ఫలానావాడు పూర్వజన్మలో పాపకర్మం చేశాడో నీకెట్లా తెలుసు? అది తెలిస్తేగదా దాన్నిబట్టి నీవు మర్యాదనివ్వడంగాని అమర్యాద చూపడంగాని.

రంగా:- ఇక్కడి జన్మే వాడి పూర్వజన్మకర్మకు తార్కాణం!

మంగ:- అవన్నీ మనమిచ్చుకున్న విలువలేనంటే మళ్ళీ మాట్లాడతావేం? ఒక అజ్ఞాని సంస్కృతంలో ఫలానాకులం గొప్పది అని వ్రాసినందుకా! అందుకే, ఆకులంలో యెవడన్నా పుడితే, వాడు పూర్వజన్మలో మహా పుణ్యం చేసుకున్నాడు గాబట్టి ఇప్పుడీ ఉన్నతజన్మ కలిగిందనుకుంటాడు. ఒకవేళ వాడుపుట్టిన కొన్నాళ్ళకు ఆ ఫలానాకులానికున్న ఉన్నతత్వం పడిపోతుందనుకో అప్పుడు వాని పూర్వజన్మ ఔన్నత్యం ఏమయిపోయినట్లు?

రంగా:- (ఆలోచిస్తూవుంటాడు)

మంగ:- ఈనాటి చాలామంది స్వార్థపరులకు, పాక్షికదృష్టితో వ్రాసిన మన పురాణవాక్యాలు ప్రమాణాలు! కులతత్వ ప్రచారమే పరమధ్యేయంగా కర్మసిద్ధాంతాన్ని సృష్టించి, వ్యాప్తిపొందించి, బహుళప్రజానీకాన్ని అజ్ఞానుల చేసి, ఆ అమాయికులను మోసగించారు! ఈనాటికీగూడ

మనమనుషులు దాన్ని సాధారణం చేస్తున్నారు. ఆత్మవంచ
నలు మానసరాన్ని బట్టి అనుసరిస్తూవున్నారు.

[నాగరు మంగలా ప్రవేశం]

నాగరు:- అబ్బయ్యా! వాళ్ళిద్దరా కొట్టుకుంటూ వేస్తున్నారయ్యా! మూర్తిప్పగా అగ్రంతంగా పస్తున్నే!

రంగా:- (మంగి పక్కన్నే పున గౌరవదృష్టితో చూస్తాడు.)

మంగి:- (రంగా రెడ్డి వన్నప్పు నిర్వికారదృష్టితో చూస్తాడు.)

(ఒక క్షణం తర్వాత)

రంగా:- ఏం, మంగినాసి!

మంగి:- అక్కడికేనా, వాళ్ళనాపడానికేనా?

రంగా:- అవును!

మంగి:- సాంఘికజనులు మా ప్రాంతాలలో నిన్ను చేదగూడదన్న మాట!

రంగా:- అదేమంచిది.

మంగి:- రంగా రెడ్డీ! చిన్నప్పటి నుంచీ మనం ఒకళ్ళొకరం అర్థం చేసుకున్నవాళ్ళం! పెద్దయ్యాక మన ఆచరణ మార్గాలు వేరయ్యాయి! నీవు కాంగ్రెసు పేరూ, గాంధీ పేరూ చెప్పి, ఎన్నెన్ని చేసినా, తెలిసి కూడా నేను నిన్ను ఏనాడూ పల్లెత్తుమాట కూడా అనలేదు. అయినా నన్ను నీవు ద్వేషిస్తూ వచ్చావు అదెందుకో నీ అంతరాత్మకు తెలుసు. నేను నీ కొడుకే నీకు అడ్డు తగులుతున్నాను! నీలాంటివారి బూటకపు మనిషి ప్రపంచానికి చాటుతున్నాను. నన్ను నీవు వేసుకుంటేనే దీక్షాబుద్ధితో బయలు

చేరాడు. ఇప్పుడది నీకు గరళ ప్రాయమై [illegible]. మింగలేనీ, వెలికిప్రాయలేనీ పరిస్థితిలో పడ్డావు. నీయింటికి ముందుగా యీనాడు జరిగే ఘర్షణను ఆపలేని స్థితిలో పడ్డావు. ఏపనికైతే నీకొడుకు నడుంగట్టి నీయింటిముందే నాడు నిలిచాడో, ఆ పని నీవేనాడో చేసి వుండవలసింది నీవు నిజమైన సత్యాగ్రహివే అయితే, గాంధీయుడవే అయితే, ఉపన్యాసాలలో ఒకటి చెప్పి, దానికి భిన్నంగా ఆచరించి వుండవు. బాసిల్లో నీవు చేదన్నా, అనుభవానికి నీ రాజకీయాలడ్డొస్తున్నాయి. చేసుకో సిద్ధపడితే నీ కులతత్వం అడ్డొస్తున్నది.

చూడు రంగారెడ్డి! ఎన్నికలు సమీపిస్తున్నాయి! నీవు మరలా టికెట్టుకోసం దరఖాస్తు పెట్టుకున్నావు. సెలెక్షన్ కమిటీ నెలరోజుల్లో నడుస్తున్నది. ఇలాంటి పనులు కొన్ని నీచేతులారా చెయ్యి. అది నీసంకల్పానికి బలాన్ని కూర్చుతుంది.

లే! మన మిద్దరమూ ఏనాటికి మిత్రులమే! అక్క-డికి వెళ్ళి మనమే ఆపని చేయిద్దాం.

[మంగపతి లేచి కుర్చీలో కూర్చొని వున్న రంగారెడ్డిని చెయ్యిపట్టి లేపుతాడు. మంగపతి ముందునడుస్తూ వుంటాడు. రంగారెడ్డి ఆలోచనగా నడుస్తూ అతనిని వెంట నడుస్తాడు]

(తెర)

మూడవ రంగం

[రంగం యథా. మొగమంతా వాడిపోయిన ప్రాతబట్ల సందుకూర్చొని [illegible] [illegible], కల్యాణి సాధారణ దుస్తులతో బయలుదేరు తుంది. రంగం [illegible] తలుపు వాకిళ్ళు తోసుకు పైకెత్తి ద్వారపు సులోచ [illegible] [illegible] సూట్కేసుతో వీధిలోకి, కాస్త పగటునా]

కర:- ఎక్కడికి ?

కల్యా:- (చకితురాలైనట్లుగా ఆగిపోతుంది)

కర:- తిరుగు పానక్కి..!

కల్యా:- అదేమిటి నాన్నా ?

కర:- నీ వికమీదట అక్కడికి వెళ్ళడానికి వీల్లేదు.

కల్యా:- అక్కడి కంటే ?

కర:- అక్కడికే ! ఆ మంగపతి యింటికి (నొప్పిగా అంటాడు)

కల్యా:- ఏమొచ్చింది నాన్నా !

కర:- ఏమొచ్చిందా? మనకు పోగొట్టుకాల మొచ్చింది. లేక పోతే బ్రాహ్మణోత్తములు, మహామహులంతా ఏకమై మనల్ని వేరు చేస్తారా ?

కల్యా:- నిన్నెట్లా వేరుచేశారు నాన్నా ?

కర:- కాదూ ! అట వేరు చేసెయ్యడం కాదూ? నా వొక్కడి కోసమేనా నే సరదంతా చెయ్యడం ? ఈ సమాజంకోసం గాదా ? అరంగా రెన్నో నా కన్నిసిగ్గాలు ఉండగా వుంటా

నని చెప్పి నేను నడుంగట్టి నిల్చినాక—వాళ్ళందరికీ చెడ్డయి నాక — ఆ మంగపతితో వచ్చి, ఆ మంగపతి మాట ప్రకారమే కానీ మంటాండా? పైగా నేనేనా అందరికీ చెడ్డ కావటం!

కల్యా:— నీవు కూడా వాళ్ళలో కలిసి పోగూడదటా?

శర:— ఛా! నోర్ముయ్! ఆ మాలమాదిగల్లో నన్ను కలవ నుంటావా? కాస్తసందిస్తే నట్టింట్లో వచ్చి కూర్చోరూ?

కల్యా:— దూరారే అనుకో! మారితే నీయిల్లు విరగబడి పోతుందా! గోడల కుండే సున్నమంతా నలినమై మసి పూసినట్టయి పోతుందా? వాళ్ళు అడుగుపెట్టిన చోటల్లా గుంటలు పడిపోతుందా?

శర:— (రొప్పుతూ) నీ నోరు మూస్తావా లేదా? చాలా పెద్దదై పోతూవుందే నోరు! (లేచి) మాలమాదిగలు యింట్లో కొస్తే పరవా లేదంటావా? వాళ్ళకూ మనకూ సాటంటావా?

కల్యా:— (కాస్త ధిక్కరించినట్లుగ) వాళ్ళే మనకంటే నయం! మన కంటే ముందే అంతా ఒకటే అని గ్రహించారు. అదింకా గ్రహించకనే మనల్ని మనం దూరం చేసు కుంటున్నాం.

శర:— మధ్య, బాగా గ్రహించావు! చదువు కున్నావుగా! బాగా గ్రహించావు! గ్రహించావుగాబట్టే వాళ్ళిండ్ల వెంట తిరుగుతున్నావు! వాళ్ళింట్లో తినటం, త్రాగటం

భ్రష్టవిధవా! నిన్ను చదివించింది వచ్చింది వండ !

కల్యా:- అదే మీకూ మాకూ తేడా !

కర:- అది నిజమే! ఆ తేడా మీంచేకులారా చేసుకొన్నదే నీలాంటి వనితల్ని చదివిస్తే మనకు తేడా లేకుండాఎట్లా పోయింది? అందుకే ఆడదాని కసలు చదువొద్దని మన శాస్త్రాలు చెప్పింది!

కల్యా:- అంతేనా? ఇంకా చాలా చెప్పాయిగా! (హేళనగా నవ్వుతుంది)

కర:- (కోపంగా) మన శాస్త్రాలనే నవ్వుతావటే తప్పుడు నీనుగా! (పళ్లు కొరుకుతూ) శాస్త్రవిరుద్ధంగా ప్రవర్తిస్తామనుకుంటున్నావా? నిన్న నేను వచ్చేటప్పటికి మంగళ యింట్లో వాళ్ళందరి మధ్య కూర్చుని సరసాలాడుతున్నావా? 'పునర్వివాహం' అంటున్నావా? పురంతా పకీర్లు. కరిగించకూతురు మహేశ్వర్రావూ అని! ఎవడే ఆ మహేశ్వర్రావు? మనకూ వాడికీసంబంధం ఏమిటే! కులాన్ని చెరచడానికి పుట్టావే తప్పుడుముండా?

కల్యా:- ఏమిటా తప్పుడుమాటలు! ఎప్పుడూ పరనింద చేస్తారెందుకు?

[రాజూ, మహేశ్వర్లు హాలులోకి ప్రవేశం]

రాజు:- ఆనోరగే అంత (అంటూ ప్రవేశిస్తాడు. కరణం గతుక్కు మంటాడు. మహేశ్వ చల్లగా కల్యాణివైపు చూస్తాడు! కల్యాణి కంపడుతూ పెరట్లోకి వెళ్ళిపోతుంది!

వారి యిద్దరు హరిజనులుగూడా లోపలికొస్తారు. రాజా ఒక చాపతీసి వాళ్ళకిచ్చి కూర్చోమంటాడు. అనిష్టంగా చాపతట్టు చూస్తాడు కరణం. కరణం తన గాభరాను అణుచుకోడానికి ప్రయత్నిస్తూ వుండగా)

రాజా:- ఏమిటి చాలా ఘర్షణ పడుతున్నట్లున్నారు!

కర:- (పలకడు)

రాజా:- మీ వ్యవహారాలతో మాకేందుకుగాని మా వ్యవహారం కాస్తచూడు!

కర:- (చురచురా చూస్తాడు)

రాజా:- చూపుల్తో కాల్చేద్దా మనుకుంటున్నావా? ఆ శక్తి పుస్తకాల్లోనే వుండిపోయిందిలే!

మహే:- (మోచేత్తో రాజానుపొడిచి చూపుల్తో వారిస్తాడు)

రాజా:- (నవ్వుతూ) అరె! నువ్వుగూడా అటువంటి చూపులే అలవాటు చేసుకుంటున్నావే!

రాజా:-
మహే:- } ఇద్దరూ నవ్వుతారు.

మల్లప్ప:- నా దరఖాస్తు సూడండయ్యగారూ!

సుబ్బన్న:- నాదిగూడా సూడండయ్యగారూ!

కర:-ఏమిట్రా చూచేది?

మల్లప్ప:-ఆ భూముల దరఖాస్తు.

సుబ్బన్న:- ఆ యిండ్ల దరఖాస్తు.

కర:- మీకు భూములు నిదానంగా వస్తాయిలే! యిండ్లస్థలాలు మాత్రం వూరికి దక్షిణంగా ఆ గోదీల ప్రక్కన

నేను మాలమాదిగల గ్రాంటు యిచ్చేటట్లు సిఫార్సు చేస్తున్నాను.

మల్ల :- } సుబ్బ:- } మేం బతికుండంగానే గోరీలప్రక్కన యెందు కేస్తారయ్యా! యీ పూళ్ళోనే మీంపొరగున పడి వుందాం అనిగదూ!

కర :-వొరేయ్! యింత అన్యాయపు బుద్ధివుంటే మీరు బాగు పడర్రా! కాలం యెంతమారినా, యెంతమంది మిమ్ముల ప్రోత్సహించినా, ఇట్లాంటి అత్యాశలకూ, అన్యాయా లకూ దిగకండి. మీకు అభివృద్ధి వుండదు.

మల్ల :-(రాజా రెడ్డివైపుచూస్తూ) మా అబిరుద్ది కేంలేస్వామీ, యేదో సిపార్సు చెయ్యండి!

కర :-మీకే గాదురా! అది మాకుగూడా అభివృద్ధిగాదు.

రాజా:-మన పురాణాల్లో వ్రాసిండిగదూ! (హేళనగా నవ్వు తాడు)

కర :- నువ్వు చాలా దుడుగ్గా మాట్లాడుతున్నావు రాజా! నిన్నగూడా అట్లాగే మాట్లాడావు! చిన్నా పెద్దా తారతమ్యం వుండాలి.

రాజా:-ఆమాట అనవద్దంటే మళ్ళా అంటావేం? నీవు పెద్దవాడి వన్నమాట మరిచిపోయి మూడేండ్లయింది!

కర :-అయితే, నా పెద్దరిక మేమిటో చూపిస్తానుండు!

రాజా:-ఆగవయ్యా! నువ్వు చేసేదేమిటి? యీ అప్లికేషన్లు సిఫారసు చెయ్యనంటావు గదూ? నువ్వేంచేస్తావో చేసుకో!

ఒక నెలలోగా ఇవన్నీ పట్టాలు తెప్పించి అగ్రహారం యిండ్లు కట్టించకపోతే నీపేరు పెట్టిసలు.

కర:- తెప్పిస్తావా?

రాజా:- ముమ్మాటికీ! (నీలుగుతాడు)

కర:- నీవే తెప్పిస్తే నేను కరణం కాకపోయినా నీ గుమాస్తానే గాదు! కానీ! (మీసంమీద చెయ్యి వేస్తాడు అయితే మీసాలుండవు)

రాజా:- మీసమే వుంటేనా?

కర:- (ఉడికిపోతాడు. పండ్లు కొరుకుతాడు)

మహే:- అదంతా యెందుకుగాని కామందయ్యగారూ మీరూ కాస్త చూచి సంపించండి.

కర:- అట్లా మాట్లాడుతున్నావుంటే యెట్లా అవుతాయండీ?

మహే:- దానికేంలెండి. త్వరగా ఆ అప్లికేషన్లు పంపండి.

కర:- ఏ అప్లికేషన్లు?

మహే:- మళ్లీ మొదటికొస్తే యెట్లా?

కర:- వాళ్ళుగూడా భూకామందు లయితే మనకు పనులు చేసేదెవరండీ?

మహే:- (కాస్త విసుగ్గా) మనకు పనులు చెయ్యడానికి వాళ్ళు పుట్టలేదుగాని, ఆ మాటలన్నీ చాలించి ముందు ఆ అప్లికేషన్లు చూడండి.

కర:- ఆ భూముల విషయమేదో సిఫార్సు చేస్తాను. ఇండ్ల స్థలాలు.........

రాజు:- ఏం, నీ భూమినెవ్వరో ఆక్రమిస్తున్నట్టు మాట్లాడుతున్నావే!
[ప్రభుత్వం భూమినుంచి నీళ్లనిచ్చినట్టువుంది. నీళ్లదరఖాస్తు పెట్టుకున్నారు. ఇట్లా నా భూమిని తీస్తున్నట్టు నొప్పి పడ తానే......

కర:- పొరపాటండి, పొరపాటండి, ఆ ప్రక్క రావటం!

మహే:- చెప్పండి రాజా!

కర:- (భూముల దరఖాస్తుల లాగి) ఇవిగోనండి, చూడండి.
[పీలిస్తూ అవి తిరగేస్తూవుండగా కరణం మరోకకట్ట పట్టు కొని లేచి యింట్లోకి పోబోతాడు! రాజు అతన్ని ఆపి ఆ కట్టలాగుతాడు]

రాజు:- (కట్టలాగికొని) ఇవి స్థలాల దరఖాస్తులా?

కర:- (వాటిని మళ్ళీ లాక్కోడానికి ప్రయత్నించి) అవును! లేదే, ఇవ్వండి!

రాజు:- (చిక్కకుండా పైకెత్తిపట్టి మహేష్ చేతికిచ్చి) ఇవి ముందు చూడమహేష్!

మహే:- (అవిచూస్తూ వుంటాడు. కరణం వాటిని లాక్కో డానికి ప్రయత్నిస్తాడు! మహేష్ వారిస్తూ) కాస్త ఆగండి కరణంగారూ! మీకష్టం వమ్ముకాదు చెయ్యా నెయ్యవద్దు.

కర:- ఇది దౌర్జన్యంగాదుటే!

మహే:- మేము మిమ్మల్ని అపహరించడంలేదు. నిజం తెలుసు కోవాలని అన్వేషిస్తున్నాం.

(కరణం చూస్తూ నిలబడి వుంటాడు)

మహే:– రాజా! ఇవిగో, స్ఫూళ్ళని ఖాళీస్థలాలకి మీనాన్నా రామయ్యనాయుడు ఇట్లాంటివాళ్ళు పెట్టిన దరఖాస్తులు. పాపం! వాళ్ళకు వుండేతావు చాల్లేదు గాబోలు!

రాజా:– ఇవన్నీ కరణంగారు సిఫార్సు చేశార్రా పాపం! వీళ్ళకెందుకో తెలుసా యీ స్థలాలు! ఒకాయన స్ఫూళ్ళు కట్టిస్తాడట! ఇంకొకాయన గడ్డివాములు వేసుకుంటాడట! మరొకాయనకు పశువు లిండ్లకోసమట! మరొకాయనకు తన రెండో భార్య సంతానంకోసమట! మరొకాయనకు...

మహే:– ఒకరుకూడా గోరీకోసం అడగలేదా ?

రాజా:– వీటికి గోరీకట్టేస్తాను (పరపరా చించేస్తాడు)

కర:– (నిశ్చేష్టుడై చూస్తూవుంటాడు)

మహే:– (హరిజనుల యిండ్లదరఖాస్తులపైన వ్రాసిన అభ్యంతరాలను ఒకటొకటే చూస్తూ) భలే వ్రాశాడురా కరణంగారు! ఆరోగ్యశాస్త్రం బాగా చదివినట్టున్నాడు. ఒకదాంట్లో–సుబ్బాశాస్త్రిగారియింటికీ రామయ్యనాయుడు యింటికీ మధ్యన స్థలం యిరుకైనది. అక్కడ యిల్లు కట్టితే ఆ రెండిండ్లవారికి గాలి వెలుతురూ వుండదు. మరొకదాంట్లో:– ఇది ఒకప్పుడు బండ్లబాట! అందుచేత గ్రామవాసులు అభ్యంతరం చెబుతున్నారు.

ఇంకొకటి:–ఇది శక్త్యాలయం ప్రక్కనవున్నది. జాతర సమయాల్లో పందేరపుబండ్లు తిరగడానికి ఎక్కువస్థలం

కావాలి. అందుచేత గ్రామస్థులు అభ్యంతరం చెబుతున్నారు.
మరింకొకటి:- ఇది జాంద్రవాళ్ళది. వాళ్ళిప్పుడెవరూ లేక పోయినా, వాళ్ళ దాయాదులెవరైనా తర్వాతవచ్చి ఇది మాదీ అనవచ్చు. అందుచేత అభ్యంతరం వున్నది.

రాజా:-ఆపవోయ్ ఇక చాలు! ఇట్లాయియ్యి! (అందుకొని కరణం వైపు తిరిగి) ఇవన్నీ కొట్టేసి అభ్యంతరం లేదని వ్రాయి.

కర:- నువ్వు నాకు ఆదేశిస్తావా ?

మహే:- (రాజా చేతిలోవి లాగి) (కరణాన్ని ప్రక్కకులాగి) కూర్చోండి! మీరుకూర్చోండి! రాజా మాటలకేంగాని ఇవన్నీ కొట్టేసి అభ్యంతరం లేదని వ్రాసి సంతకంపెట్టండి.

కర:- అభ్యంతరాలుంటే ఎట్లాకొట్టేసేది !

మహే:- అవి మీఅభ్యంతరాలేనని ఎవరికి తెలీదూ ? మీరూ, రెడ్డి, రామయ్యనాయుడూ, సుబ్బాశాస్త్రి, అంతేగదూ? ఎందుకంటే మీరంతా పెదురీత యీదుతారు! నలుగురితో పాటూ, కాలంతోపాటూ పోవాలిమరి! ఊఁ, కొట్టెయ్యండి. సిఫార్సుచేసి సంతకంపెట్టండి !

[కలంతీసి ఒక్కొక్క అప్లికేషన్ పైనుండే అభ్యంతరాన్ని కొట్టేస్తాడు రాజా. దాన్ని మహేష్ అందిస్తూవుండగా కరణం అభ్యంతరం లేదని వ్రాస్తూ సంతకాలుపెడతాడు. అంతా అయిపోయినాక దరఖాస్తుఫారాలు చేతపట్టుకొని మహేష్ లేస్తాడు. అందరూ లేచి తిరిగి చూడకుండాపోతారు. బిక్కమొగంవేసి కాళ్ళుపారజాపి కూర్చుంటాడు కరణం]

(తెర)

నాల్గవ రంగం

[రంగారెడ్డి యిల్లు. పోలయ్య, రంగారెడ్డి, ఆ పెద్దమనిషి మాట్లాడు కుంటూంటారు.]

రంగా:- ఇదిగో మామయ్యా! అంతకు తగ్గితే బాగుండదు. మన హోదాకు తగినట్టుగా వుండాలి. అందుకు కేవలం లోపం రాకుండా చూడాలిసుమండీ! పైగా సమయార్ధ సమయంలో తక్కువ డబ్బు తీసుకొచ్చి తర్వాతయిస్తాం అంటే బాగుండదు. అంతా అయినాక పెండ్లిపీటలమీదనుంచి లేచే పని పెట్టవద్దు.

పె. మ:- అబ్బే! అట్లాంటప్పటికీ జరగదు లెండి!

రంగా:- మీరు మంచిమనుషులా గ్రామంలోకి వచ్చినట్లున్నారు. నాగారెడ్డి వారికీ మాకూ దగ్గర సంబంధం. మొన్న వచ్చి వాళ్ళు మొత్తుకున్నారుగదా! పాపం, వాళ్ళు ముప్ఫై వేలవరకూ వెళ్ళారు. మరి అమ్మాయికో ఆ తీరు అనుకుంటగాదు. అదే గాదు! మామిళ్ళవల్లి మాధవరెడ్డి చాలా పలుకుబడి ఆ స్త్రీవున్నవాడు లెండి! మనిషిమీద మనిషిని నెలల పర్యంతం పంపించాడు. పిల్లగూడా యేదో చదువుకున్నదట గూడాను. అయితే మావాడు ససేమిరా అన్నాడు!

పె. మ:- అయితే మీవాడు మా సంబంధానికి ఒప్పుకున్నా డాగండీ?

రంగా:— ఒప్పుకుంటాను లెండి. అసలు రహస్యం యేమిటంటే మీ అమ్మాయిలో అందంగూడా వుంది!

పె. మ:— మరి, అబ్బాయినొచ్చి వకసారి చూచుకోమ్మనండి. ఒకసారి పిలిచి ఇప్పుడే అడుగుతారా?

రంగా:—పిలిపిస్తాను లెండి. మన హోదాకుతగినట్లు కారు కావాలంటాడేమో! ముందుగా ఆ లాంఛనాలమాట ముగించండి. తర్వాత అడగొచ్చు వాణ్ణి!

పె. మ:— ముందూ పిల్లవాణ్ణి ఊఁ అననీయండి! ఆపైన చూచుకోవచ్చు అన్నీ!

రంగా:— అబ్బాయ్! రాజా! వోరేయ్!

రాజా:— (లోపల్నుంచే) ఆఁ వస్తున్నా.

[ప్రవేశిస్తాడు]

రంగా:— (కొడుకునుచూచి సంతృప్తిగా) కూర్చోరా!

రాజా:— (అనిష్టంగా) యెందుకునాన్నా?

రంగా:—ఒకసారి వీళ్ళవూరికట వెళ్ళొస్తావా? (తృప్తిగా మందహాసం చేస్తూ) వెళ్ళిరా!

రాజా:— (చాలా అనిష్టంగా) ఎందుకు?

రంగా:— తెలిసిగూడా ప్రశ్నెందుకురా?

రాజా:—తెలిసే అడుగుతున్నా యెందుకు అని!

రంగా:— తెలిస్తే ప్రశ్నెందుకురా?

రాజా:— అందుకే. అక్కర్లేదనడానికి బదులు!

పె. మ:— (నోరు తెరుచుకొని చూస్తూవుంటాడు)

రంగా:- అక్కెళ్లేదంటే అర్థం ?

రాజా:- అదే అర్థం !

రంగా:- ఏమిటోయ్ ఆ వెటకారపుజవాబు ?

రాజా:- వికటంగా గ్రహిస్తే వెటకారంగానే వుంటుంది.

రంగా:- ఇంతకూ నీకేం తెలిసినట్లు ?

రాజా:- కొంత తెలుసును గనుకనే !

రంగా:- తెలివిగాదురా తెలివి లేనివాడా ! వివాహవిషయం !

రాజా:- విన్నాను.

రంగా:- అయితే యింతవరకూ జరిగిందంతా విన్నావన్న మాట ?

రాజా:- అవసరమైనంతవరకూ !

రంగా:- నీ కక్కెర్లేందేమిటో కాస్త చెబుదూ. చూద్దాం.

రాజా:- అదే ! మీరు భావించేదే !

రంగా:- అదేమిట్రా ? కట్నమా, అసలువివాహమా ?

రాజా:- అదే ! కట్నంతోడి వివాహం !

రంగా:- (కోపంతో పళ్లుబిగించి) పోరిపెద్రివాడా ! వున్న వాళ్లు మోజుపడి యిస్తావుంటే పుచ్చుకోడాని కేమి తప్పురా ?

రాజా:- "మోజుపడి" అన్నది మీబోటివారి వంచన పదం గాబట్టి ?

రంగా:- ఇందులో తప్పేమిటో కాస్త చెబుదూ ? పిల్లకు యేమీ యివ్వకుండా వూరికినే అత్తవారింటి కంపుతా

రత్రూ? మోజుపడి పిల్లకోసం వాళ్లే యిచ్చేటప్పుడు అభ్యంతర మెందుకుండాలి అంట!

రాజా:- అట్లా జరగడం లేదు.

రంగా:- మరింకెట్లా జరుగుతున్నాదంటావ్!

రాజా:- ఆడపిల్లల గలవాళ్లను నొప్పించి ఒప్పించటం! పిల్లకు పెండ్లికాదేమో అన్న భయంచేత వాళ్ళు ఒప్పుకోడం! ఇదీ, జరుగుతున్న దీనాడు! పైకి దీన్ని మోజుతో యిస్తున్నారని చెప్పడం—ఔదార్యంగా ప్రవర్తిస్తున్నట్లు కనబడటం......

రంగా:- (అడ్డొచ్చి) ఏమిత్రా నీవుపన్యాసం!

రాజా:- నా ఉపన్యాసమా? విను! గంటసేపట్నుంచీ వింటున్నాను మీ సంభాషణ. ఇటువంటి సంభాషణలే నీ వెందరితోనో చేస్తూవుంటే విన్నాను. ఎంతో కరుగ్గా, నిర్మోహమాటంగా మాట్లాడుతూవుంటే విన్నాను. నీ ఆశను తీర్చే స్థితిలో లేక ఎంతోమంది నిరాశతో వెళ్ళిపోతూవుంటే చూశాను. ఈనాడు తెగవేసి చెబుతున్నాను. ఇది నిన్ను వ్యతిరేకించి మాట్లాడ్డంగాదు ఈపంథానే వ్యతిరేకిస్తున్నాను. ఈ వివాహసంస్థనే వ్యతిరేకిస్తున్నాను. ఎవరో, కష్టపడి, కన్నగ్రక్కరించి, సంపాదించుకొన్న డబ్బును, హక్కున్నట్లుగా సాధించి అక్రమంగా లాక్కోడం దురన్యాయంగాదూ? మీ ఆశలను, మీ పిసినారితనాన్ని పిల్లవాళ్ళపై అంటగట్టడం మూర్ఖత్వంగాదూ? ఆడపిల్లల

గలవాళ్ళ వేధించి వేధించీ-బెదరించి బెదరించి_కడపటికి కన్నీళ్ళపర్యంతం తెప్పించీ-మీ అభిప్రాయానికి లొంగ దీసుకోడం దుర్మార్గంగాదూ? నే నెన్నిసార్లో చెప్పాను నాకు కట్నం అక్కర్లేదని?

రంగా:- కట్నం తీసుకోమ్మని నిన్నుబలవంతపెట్టం దేవుడ్రా? కట్నంలేకుండానే చేసుకో!

రాజా:- కాదు! కట్నం తీసుకోకపోవడానికి కారణంగూడా వున్నది. అసలీ కట్నా లెందుకొచ్చాయో ఆ మూల కారణం పైన దెబ్బకొట్టాలి. దీని కంతా కారణం మన కులాలు. ఈ లాతూపదకొండు కులాల్లో చదువుకున్న సాఫేతీన్ మంది కోసం చదువు కున్నవాళ్ళటే, చదువు కోనటువంటీ, పిల్లలు, అదేకులంలో చేసుకోవాలి గాబట్టి పోటీ చేస్తున్నారు. ఆ పోటీ-విద్యాధికుల మనిగర్వం చే యీ అజ్ఞానులకు ఆహార ప్రాయమైంది.

రంగా:- ఉన్నవాళ్ళ నుండి లేనివాళ్ళు యీ రూపాన్నయినా లాగడం సామ్యవాద సిద్ధాంతానికి ప్రతిపదిక కావట్రా?

రాజా:- (అసహ్యించు కుంటూ) అసలీమాట నీనోటగుండా రావలసిందిగాదు నాన్నా! లేనివాడికి కట్నాలిస్తున్నారా? అదీ పోనీ, వున్నవాళ్ళ దగ్గర్నుంచే కట్నాలు లాగు తున్నారా? అదీ గాదే-వుందనుకొని అందర్నీ యేడిపిస్తు న్నారు. పిల్ల కెట్లాగయినా పెండ్లిచేసి బాధ్యతారహితులం కావాలని ఎంతమంది అప్పులు పాలవుతున్నారో, తెలి

యం దేవరికి? ఆ అప్పులకు. ఉన్న ఆస్తి తెగనమ్మి బీదలై కడకు బిచ్చగాళ్ళుగా మార్తారేమో గాని సామ్యవాదం మాత్రం రాదు. వివాహ మార్గాన సామ్యవాదం రావా లంటే, కట్నాల పేరట ఇతర్లను బీదల చేయకుండా పర కులంలో సంబంధాలు కలపడమే!

రంగా:- (సంబరించి నట్లుగ) మళ్ళా ఆ విషయమే జ్ఞాపకం చేస్తున్నావు! ఈ విషయం నాకు జ్ఞాపకానికి తేవద్దని ఏనాడో చెప్పాను.

రాజా:- కావచ్చు! నేను కూడా యేనాడో నిర్ధారించు కున్నాను.

రంగా:- (కోపంగా) ఏం? ఏమన్నావ్?

రాజా:- కులంలో చేసుకోడం లేదూ అని!

రంగా:- ఆ మాలవాన్ని చేసుకొంటావా?

రాజా:- ఎవరు మాలది!

రంగా:- మంగపతి పంచినంత మాత్రాన మాలది గాకుండా పోతుందా? ఆ మంగపతి యిల్లంతా మాలవాతావర ణం! అందుకే ఆ యింట్లో మంచి నీళ్ళు ముట్టాలన్నా భయం!

రాజా:-ఏం, మాలలు తాకితే నీళ్ళు చేదెక్కి పోతాయా? బావులు తవ్వేటప్పుడు కూలీలంతా వాళ్ళుగారా?

రంగా:- నోర్మూయ్! మాటకు మాటందిస్తున్నావ్. ఆ మంగ పతి సాహసాలు విని నా కే ఆగ్రహం వస్తున్నది. పూను

తింటున్నావు! నాపైన దుష్ప్రచారం చేస్తున్నావు! నా పైకి మాలామాదిగల్ని తోలుతున్నావు! నాకు పోటీగా యం. యల్. యే. గా నిలుస్తానని ప్రచారం చేస్తున్నావు! (మీాదిమీాదికి వస్తాడు)

[బైట నుండి "ఆఁ, లోపలున్నారు పదండి" అని వినిపిస్తుంది]

(రంగారెడ్డి వరండాలోకి వచ్చిచూచి కాస్తగాభరాగా)

రంగా:- రండి, రండి! (హాలుకు ప్రక్కగదిలోకి పోయి ముందూ వచ్చిన పెద్దమనుష్యునితో) క్షమించండి. ఇప్పుడే వస్తాను. (లోపలి హాల్లోకి వెళ్తాడు)

రాజా:- (చీదరింపుగా) ఇదివొక వ్యాపారం!

(రంగంలో)

పె. మ:- (రాజానుద్దేశించి) నీవు చొక్కిన దోవే బాగుంది నాయనా? చూస్తున్నావుగా ఇదెంత పాడు వ్యాపారంగా పరిణమించిందో! ఈరోగానికి నీవన్నదే చక్కని మందుగా కనిపిస్తూన్నది! అయితే పాత పద్ధతుల వదలుకో లేక...

రాజా:- ఆ భావమే వదలా లంటున్నాను. ఏదయినా మనం అనుకొనే భావంపైన ఆధారపడి వున్నదండీ! అసలీ విప్లవం తలిదండ్రుల్లో రావాలి. అపుడే యిదిసులభమౌతుంది

పె. మ:- అదిరావడం కష్టం! ఎవర్నో తెచ్చి వాడికి పిల్లనివ్వాలంటే...

రాజా:- (అడ్డొచ్చి) అభేదభావం అంటే! కులం అన్నది పంట బట్టి పోయినప్పుడు, ఆ వ్యక్తిది మీకులమే అనుకోండి! ఏమీ సంబంధం లేకున్నా—ఆ పేరుచూచి—మమ్ముల నెట్లా గయితే మీకులం అనుకుంటున్నారో—వాడి విషయంలోనూ అట్లాగే అనుకోండి, మీకు కావలసింది ఆపేరేగా!

పె. మ:- పేరేమిటి నాయనా? బాంధవ్యం గదా కావలసింది?

రాజా:- మేం మీతో బాంధవ్యం ఏనాడూ చేయలేదుగా!

పె. మ:- ఇటీవల చెయ్యకపోయినా పూర్వ మెప్పుడో చేసి వుంటారు.

రాజా:- అట్లా అయితే పూర్వులంతా ఒకటే! పరస్పరం వియ్యమందుకొని వుంటారు. అట్లాఅయితే ఇపుడుగూడా అంతా ఒకటే అయిపోతాం. అన్ని కులాల వారి పూర్వులూ ఒక తెగవారై వుండి తీరాలి.

పె. మ:- (చేసంజ్ఞ చేస్తూ ఆపుతున్నట్లుగా) ఉండండి! ఉండండి!

[లోపల్నుండి మాటలు వినవస్తూంటాయి. వీళ్లు వినడానికి ఉద్యుక్తులవుతారు]

(నేపథ్యంలో)

రంగా:-(గొంతు తగ్గించి) రెండవ వ్యక్తితో ఒప్పుకోడండీ, మావాడొప్పుకోడు! ఎంతకు పైస్నేహమయినా?

రెం. వ్య:- అదేమిటండీ ? పట్టుమని పదిరోజులన్నా గాలేదు అపుడే పదివే లెక్కించేశారే !

రంగా:- నేనెక్కించిందే ముందండీ ?

రెం. వ్య:- మొన్ననే గదండీ నలభైవేలకు తగ్గనన్నారు !

రంగా:- (గొంతు బాగా తగ్గించిబిగబట్టి) నూటభై వేలుయిపుడే యిస్తామంటూ వచ్చిన పెద్దమనిషి యిందుగో అక్కడే వున్నాడు. దానికి గూడా మావాడొప్పుకో లేదు. కారు గూడా కావాలంటున్నాడు. చూశారూ, మీరు పైన పదివేలన్నా అనండే !......

(రంగంలో)

రాజా:- (మొగం చిట్లించుకుంటూ హృదయంలో బాధ అనుభవిస్తూ వుంటాడు)

పె. మ:- చూశావా నాయనా మీనాన్న ఆశయాలూ, అబద్ధాలూను...

రాజా:- (వారిస్తూ) ఆయన తప్పుకంటే మీతప్పే పెద్దది.

పె. మ:- అంటే ?

రాజా:- పిల్లలకని, పెంచి, వాళ్ళకు ఏ కోశానా విద్యాస్వేచ్ఛలూ లేకుండా చేసి, ఆ స్త్రీపై హక్కు లేకుండా చేసి, వాళ్ళ వివాహ బాధ్యత నెత్తిపై వేసుకొని, అర్థం పర్థం లేని కులాల్ను పట్టుకొని కూర్చొని, వరుని తలిదండ్రుల్ను లోభ పెడుతున్నారు. అర్థం లేని గిరిగీచుకొని గుడుగుడు గుంచం అంటున్నారు. ఆ గిరి దాటితే యెంతమంది వరుళ్ళయినా ఏమీ యివ్వనక్కర్లేకుండా దొరుకుతారు.

పె. మ:- కావచ్చు, కాని.........

రాజా:- కానీయేమిటీ? కానీఅంటే-పిల్లలకు పెండ్లిండ్లు కాకనూ పోవచ్చు. మీ మనుస్మృతిలో చెప్పినట్లు వాళ్ళ రుతు రక్తాన్ని త్రాగినంత దోషం తలిదండ్రులకు చుట్టుకోనూ వచ్చు. ఎన్నాళ్ళకూ పెండ్లిండ్లుకాక వాళ్ళు పెడదారి పోక్కావచ్చు- భ్రూణహత్యలూ, శిశుహత్యలూ జరగనూవచ్చు- మీ కులాలుమాత్రం యేమీ చెడకుండా వుండనూవచ్చు.

పె. మ:- (ప్రసన్నంగా చూస్తు కూర్చుంటాడు)

(మళ్లీ మాటలు వినవస్తాయి నేపథ్యంలో నుంచి)

(నేపథ్యం)

రంగా:- ఆమాట చెప్పండి వాళ్ళతో. వాళ్ళసంబంధం దివ్యమైందని మళ్ళా చెబుతున్నాను. అయితే చూస్తున్నారుగా ఆ పెద్దమనిషిని. ఆయన బేరంకంటే మీ బేరం కాస్త హెచ్చుగా పలికితేనే బాగుంటుందిగదండీ! ఈమాట గట్టిగా చెప్పండి. వాళ్ళు అగనైవేలిస్తే మీాపి ఆరువంద లనుకోండి.

రం. వ్య:-అబ్బే! నాడబ్బు కతందుకండీ? మీారూ మీారూ సమాధానపడి కార్యంకాస్తా కావాలిగాని! వాళ్లేమో మూడ్వయివేలకే బేరమాడి, కాదంటే, నలభైవేలకు దమ్మిడీ మించ నద్దన్నారు. మళ్ళా యేం చెబుతారో చూస్తాను.

రంగా:- అగినను ... చూస్తున్నాను వాళ్ళకు వేలిపో వాలి.

రెం. వ్య:- మరింకే సెలవా?

రంగా:- మంచిదండీ! చూడండీ! మూడో నాటికల్లా ఏ విష యమూ తేలిపోవాలి. ఆ నాటికల్లా మీ నుండి జాబుగానీ లేక స్వయంగా మీరన్నా రావడంగానీ జరగాలి.

రెం. వ్య:- చిత్తం! చిత్తం! (బయటికి వెళ్ళిపోతారు)

(రంగంలో)

(రంగారెడ్డి మళ్ళా గదిలోకివచ్చి పెద్దమనిషివైపు చూచి చిరునవ్వు నవ్వుతాడు)

పె. మ:- ఆవచ్చినాయనది ఏవూరండీ?

రంగా:- దగ్గిరే లెండి! అరవై వేల రూపాయలకు ఖరారు చేసు కొని పోతున్నారు.

పె. మ:- (వ్యంగ్యంగా) ఖరారయిందాండీ?

రంగా:- ఆఁ ఆఁ అవును! అయితే నేను ఒప్పుకో లేదు లెండి! తొందరపడితే.........

పె. మ:-అయితే నామూశేం చేశారు ?

రంగా:-చెబుతున్నాగదండీ. ఇక మాట్లాడవలసింది మీరేగ"!

పె. మ:- (నోరు తెరచి) నేనా?

(తెర)

—

అయిదవ రంగం

(ఎన్నికల ప్రచారం]

[మంగపతి యిల్లు. మేడమీద హాల్లో మంగపతి, మహేష్, కూర్చొని వుంటారు. సమయం ఉదయం 8 గంటలు]

మంగ:- రాత్రి బాగా విశ్రాంతి తీసుకున్నావట్రా ?

మహే:- కొట్టిపడవేసినట్లు నిద్రపోయానునాన్నా ! పక్షం దినాలు అన్నమూ, నీళ్ళూ, నిద్రా, విశ్రాంతీ, ఏమీ లేకుండా తిరిగామనుకో !

మంగ:- ఎట్లావుంది ?

మహే:- ఓహో! భలే వుంది లే! ఎక్కడికెళ్ళినా ప్రోత్సాహమే!

మంగ:- కొండయ్యా, నాగేశ్వరరావు, నరసింహం, రామకృష్ణ రామిరెడ్డి-వీళ్ళందరూ నాజాబులు చేరాయని చెప్పారా?

మహే:- చెప్పారు. వాళ్ళంతా యేమంటారో తెలుసా ? ఈ దఫా సెలెక్షన్ కమిటీ అన్యాయంచేసిందట ! రంగారెడ్డిని కాంగ్రెసు అభ్యర్థిగా తీసుకోవడం తమ కెవరికీ యిష్టం లేనట్లు చెప్పారు. రాజాను అందరూ సపోర్టుచేస్తారట ! ఇప్పటికైనా వాళ్ళు తమపొరపాటును గ్రహించి, రాజాకు టిక్కెటివ్వకపోతే స్వతంత్ర అభ్యర్థిగానైనా పోటీచెయ్య మన్నారు.

మంగ:- వాళ్ళందరూ యేకగ్రీవంగా కోరకూడదటనా ?

మహే:- కోరకేం? కాంగ్రెసు ప్రెసిడెంటుకూ, సెక్రెటరీకీ తంతులు పంపారట. రాజాను కాంగ్రెసు అభ్యర్థిగా నిలబెట్టితే యీ తాలూకాలో కాంగ్రెసు గెలుస్తుందని అని.

మంగ:- కమ్యూనిస్టు లేమంటున్నారు?

మహే:- వాళ్ళకూ మాకూ పొత్తు లేదుగా! రంగారెడ్డి నిలిస్తే వాళ్ళకు మా సపోర్టు కావాలట! లేదా రాజాగానీ, నేనుగానీ నిలిస్తే వాళ్ళ అభ్యర్థిని ఉపసంహరించుకొని మాకు సపోర్టు ఇస్తారట!

మంగ:-(మందహాసం చేస్తూ) బాగుంది. రాజా యేమంటున్నాడు?

మహే:- చాలా పట్టుదలగా వున్నాడు. ఏ దృష్టికోణంలో చూచినా వాళ్ళనాన్నను విమర్శించడమే! ఎంతగా విమర్శించేవాడు నాన్నా! ఒక్కొక్క తప్పు బయట పడుతూ వుంటే, నాకాశ్చర్యం వేసేది.

మంగ:- రెండేండ్లు తీవ్రకృషి చేశాడుగా! అతనంటే యీ ప్రాంతంలో అంతా చాలా యిష్టం చూపుతారు.

మహే:- ఎట్లా చెప్పేవాడనుకున్నావ్? రెండేండ్లక్రితం జరిగిన పెద్దఖూనీ చేయించినవాళ్ళలో రంగారెడ్డి ఒకడట! ఇటీవల జరిగిన దొమ్మీ కేసులో ఆయన ప్రమేయం వున్నదట! పర్మిట్లమ్ముకొన్నాడట! హరిజనులు చేసుకుంటూ వుండిన భూములన్నీ పట్టాలు వ్రాయించుకున్నాడట! రాజకీయ బాధితుడుగా మంచిభూమి చాలా కొట్టేశాడట!

గాంధీ పేరు చెప్పుకొని బతుకుతున్నాడట! అంతా బూటక వేషమట! అటువంటి కులవాది మరింకొకడు లేడట! అటువంటి హరిజన ద్రోహి మరింకొకడు లేడట! ఇట్లాంటి వన్నీ ఎన్నో సోదాహరణంగా చెప్పేవాడు.

మంగ:– రంగారెడ్డి యేమనేవాడు?

మహే:– ఆయన ముందుగా వెళ్ళి లెక్చెరుకొట్టేవాడు. వోట్లి మ్మని ప్రార్థించి వెళ్ళేవాడు! ప్రజలు ఏమేమో ప్రశ్నలు వేసేవారు జవాబులు చెప్పీ చెప్పక కార్లోఎక్కి తుర్రు మని పారిపోయేవాడు. ఆతర్వాత మేంవెళ్ళేవారం. మా మీటింగులు దేవసభలనుకో! ఉత్సాహం, ప్రోత్సాహం– ఆహ్లాదం, ఆనందం – ఓలలాడుతూవుండేవనుకో!

మంగ:– రంగారెడ్డిని విమర్శించడమేనా?

మహే:– అబ్బే! ప్రత్యర్థి విమర్శనకొంచెమే! మనసామ ర్థ్యాన్ని గూర్చి చెప్పుకోకపోతే యెట్లా? రాజా యేమో ప్రత్యర్థిని విమర్శించి, కాంగ్రెసులో ఏవిధంగా దొంగలూ, భూస్వాములూ ప్రవేశించారో, అట్టివారిని తొలిగించి యువకులంతా దాన్ని యెట్లా సంస్కరించుకోవాలో చెప్పే వాడు. తర్వాత నేను – (అంటూ ఉండగా రాజా ప్రవేశం)

రాజా:– ఓహో! మహాగొప్పగా చెప్పేవాడులెండి! అది వినడానికి నాకే సిగ్గేసేది! ఎన్నిచోట్లని వినను నన్ను గురించిన మాటలు! నేనేదో పొడిచేశానట! బ్రహ్మాం

దాన్ని పగులగొట్టేశానట! నేనే బాంబు, ఆటంబాంబ్, హై. అయితే బ్రహ్మాండాన్నంతా చాపచుట్టగా చుట్టి పొగ్లించి వేస్తానట! చూడండీ! హరిజనులు. అణగద్రొక్కబడిన జాతులు? ఉత్సాహంతో యిచ్చే ప్రోత్సాహాన్ని చూస్తే, మావాళ్లు గర్వపడిచేది! ఉప్పొంగిపోయేది!

మంగ:- బాగుంది! నీ అభ్యర్థిత్వాన్ని సమర్థిస్తూ అందర్నీ టెలిగ్రాములు పంపుమని నేను చాలామందికి వ్రాశాను. మీరు ప్రతి మీటింగుల్లోనూ చెప్పలేదా?

రాజా:- చెప్పకేం? అవన్నీ పోబట్టే ఈ నామీపత్రం! (జేబులో చెయ్యిపెట్టి బైటికి లాగుతాడు)

మంగ:- (ఉత్సుకతతో) ఏమిటది? ఏదీ!

మహే:- (హఠాత్తుగా రాజాచేతిలోది లాగి తండ్రిదగ్గరగా జరిగి చూపిస్తూ ఆనందం గొంతునొక్కేస్తుండగా) చూడు నాన్నా! రంగారెడ్డి కాదట కాంగ్రెసు అభ్యర్థి! రాజా అట!

మంగ:- (ఆనందంతో) సెహబాస్!

మహే:- వెరీగుడ్!

మంగ:- రాజా! మనవూళ్ళో కట్టిస్తున్న హరిజనుల యిళ్లు కూడా రెండువారాల్లో పూర్తవుతాయిగా! వాటి ప్రారంభోత్సవం కలెక్టరుచేత చేయిద్దాం. మీరు రేపు వెళ్ళినపుడు కలెక్టరుకా వార్త చెప్పి ఆహ్వానించండి.

రాజా:- చాలా బాగుంది.

మహే:- ఒకేసారి అభినందనసభ కూడా.

రాజా:-అవున్లేవోయ్! (నవ్వును)

మహే:- (ఉత్సాహంగా నవ్వుతాడు)

రాజా:- రావోయ్! తత్క్షణం మిత్రవర్గానికంతా వ్రాసేద్దాం.

(పోబోతారు)

[నౌకరు ప్రవేశించి]

నౌకరు:- అయ్యా! రెడ్డొస్తావుండాడయ్యా!

రాజా } ఒకర్నొకరు చూచుకుంటారు.
మహే }

మంగ:- రమ్మను.

[రంగారెడ్డి ప్రవేశం]

రంగా:- మంగపతీ! ఇవన్నీ నీవే చేయిస్తున్నావు!

మంగ:- కూర్చో రంగారెడ్డీ! కూర్చొని మాట్లాడు!

రంగా:- (తనకు వచ్చిన వుత్తరం చేతికిచ్చి) ఇంతకంటే అవమానం వేరేవుంటుందా?

మంగ:-ఇందులో యేముంది?

రంగా:- తెలిసికూడా అట్లా అంటావేం మంగపతీ?

మంగ:- నీకు బదులు నీకొడుక్కే అభ్యర్థిత్వంవచ్చింది ఇంకేం?

రాజా } (ఇద్దరూ వెళ్ళిపోడానికి ప్రయత్నిస్తారు)
మహే }

రంగా:- ఆగరా!

రాజా:- మళ్ళావస్తా! ఏముంది !

రంగా:- పిరికిపందా! పరోక్షంలో అయితే ప్రగల్భాలు కొడ తావుగదూ ?

రాజా:- ప్రత్యక్షంగా అయితే భయమా ?

రంగా:- భయంలేకపోతే పారిపోతున్నా నెందుకు ?

రాజా:- నీతో ఘర్షణ రాకూడదని !

రంగా:- తెచ్చిపెట్టి మళ్ళా రాకూడదంటు!

రాజా:- రెచ్చగొడుతున్నది నీవేగా !

రంగా:- (ఉడికిపోతూ) నేను రెచ్చగొడుతున్నానా ? కుల భ్రష్ట వెధవా ! వంశ మానమర్యాదలగా... పరు ప్రతి ష్ఠలూ తూర్పారబట్టేస్తావా ? నన్ను పరులయెదుట నిం దిస్తే. నిన్ను నిందించుకొన్నట్లుగాదూ ?

రాజా:- నీవు చేసిన తప్పులకు నేను ఉత్తరాధికారిని ఎట్లా అవుతాను !

రంగా:- నేను తప్పులు చేశానట్రా, ముష్టి వెధవా? ఊపరూరా తిరిగి మనవంశప్రతిష్ఠను తూర్పారబడతావా? రేపటినుంచి నేను తలెత్తుకొని ఎట్లా తిరగగలను పదిమందిలో! భగ వంతుడా! (తల పట్టుకుంటాడు)

మంగ:- (వాళ్ళను వెళ్ళమని సైగచేసి) రంగారెడ్డి!

(రాజా మహేంద్రలు నిష్క్రమిస్తారు)

రంగా:- అవమానం! అవమానం ! కొడుకు, తండ్రిపైన నుబ్రహ్మాదం! తండ్రికిచ్చిన అభ్యర్ధిత్వాన్ని గెలవనతంగా

కొడుకు లాక్కోడం! ఇంతకంటే అవమానం మరొక టుందా?

మంగ:–రంగారెడ్డి!

రంగా:– (ఇంకా ఆలోచానాదృష్టితో చూస్తూ) నువ్వు నాపైన పగ తీర్చుకుంటున్నావు మంగపతీ!

మంగ:–మనకుపగ ఎప్పటినుండి రంగారెడ్డి? ఏమిటీమాటలు!

రంగా:– (టేబులుపైన తలపెట్టి పడుకొని తల ఇటూ అటూ ఆడిస్తూ) ఈ అవమానంకంటే చావుమేలు!

మంగ:– (వీపుపైతట్టి) రంగారెడ్డి! లే! ఇందులో నీవు బాధ పడ వలసిం దేమీలేదుపద! నిన్నన్నది ఎవరో పరాయి వాడు గాదుగా? నీ కొడుకే! నీకుబదులు నిలుస్తున్నది ఎవరో పరాయివాడు గాదుగా! నీ కొడుకే! నీ వింకా హుషారుగా నీ కొడుకును దీవించిపంపు! అంతేగాని యీ విధంగా దూషించి పసి మనస్సును నొప్పిస్తావా? వాళ్ళ అభివృద్ధికోరి ఆశీర్వదించవలసిన వారంగదా మనం! చూడు రంగారెడ్డి! మనకాలం చెల్లిపోయింది! ఇక ముందుకు రావలసిందీ, అనుభవించవలసిందీ వాళ్లు! ఒక్కసారి పిల్లవాడి భావికోరి, మనసులో ఆశీర్వదించు. లే! కాస్త కాళ్ళూ ముఖమూ కడుక్కో! ఒరేయ్! నీళ్ళు తేరా!

(తెర)

ఆరవ రంగం

(అభినందన సభ)

[వేదిక చక్కగా అలంకరింపబడి వుంటుంది. మామిడితోరణాలు కట్టబడి వుంటాయి. రంభా స్తంభాలు కట్టబడి వుంటాయి. కొన్ని కుర్చీలు బెంచీలుగూడా అమర్చబడి ఉంటాయి. మధ్యలో కలెక్టరు కూర్చొని వుంటాడు. తన ఎడమచేతి వైపున అధ్యక్షుడు మంగపతి, తర్వాత రాజా, తర్వాత మహాలక్ష్మి కూర్చొని వుంటారు. తర్వాత మహేష్, ప్రక్కన ల్యూసి, తర్వాత తాలూకా జిల్లా ప్రముఖులు కొంత మంది కూర్చొని వుంటారు. కలెక్టరు కుడివైపున రంగారెడ్డి, తర్వాత కరణం, మరికొంత మంది ప్రముఖులు కూర్చొని వుంటారు. ముందు వైపు క్రిందకూర్చున్న ప్రేక్షకులలో సవర్ణులూ అవర్ణులూ సహవర్ణులవలె కూర్చొని వుంటారు. భూముల రికార్డులు, ఇండ్ల స్థలాల రికార్డులు, పట్టాలు కలెక్టరు స్వయంగా ఇచ్చేసినారు]

మంగ:— హరిజనులకు పట్టాలు స్వయంగా కలెక్టరు యివ్వడం ఎంతో ఆనందంగావుంది! హరిజనులచేత నూతన గృహ ప్రవేశం గూడా స్వయంగా చేయించడం ముదావహం.

ఆర్థికంగానూ సామాజికంగానూ మనపై దెబ్బకొట్టింది వర్ణధర్మం! ఈవర్ణధర్మం సమూలంగా అంతరిస్తేగాని ప్రజాస్వామ్యము, సమత్వమూరావు! అవి వస్తేగాని ఇపుడు ఆర్థికంగా, సామాజికంగా, సామాజికంగావుండే వ్యత్యాసాలు పోవు! ఈ వ్యత్యాసాలు అంతరించాలంటే భూస్వాముల దగ్గరుండే అధికభూములనన్నిటినీలాగి భూములులేని హరిజనులకూ తదితరులకూ యివ్వాలి. ఒకడికి బొత్తిగాలేకుండా వుండటం, మరొకడికి నూళ్లు

వేలకొలది యెకరాలుండడం కేవలం నురన్యాయం. తక్షణం భూసంస్కరణలకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నించాలి. భూసంస్కరణలు తక్షణం వస్తేనేగాని దారిద్ర్యం, అజ్ఞానం, అస్పృశ్యత అడుగంటవు. (శాస్త్రి ఆగి) హరిజనులకు ఇండ్లస్థలాలంటూ ఊరికవతలనే యిస్తున్నారు. దానివల్ల ప్రయోజనంలేదు. హరి జనుల యిండ్లు మనయిండ్ల ప్రక్కన వుండాలి. అప్పుడువాళ్ళూ మనమూ నిత్యమూయిరుగుపొరుగునవుండిపొరపొచ్చాలు విస్మరిస్తాము. అట్లాఅయితేగాని యీ అస్పృశ్యతాభావం అణగారిపోదు.

(ఒక కాగితాన్ని కలెక్టరు చేతికిచ్చి) తర్వాత కార్య క్రమాన్ని కలెక్టరుగారు జరుపుతారు (అని కూర్చుంటాడు)

[కలెక్టరు లేస్తాడు! కాగితం చూస్తూ ఆశ్చర్యానం దాలు కనబరుస్తాడు]

[మంగపతి సంజ్ఞననుసరించి నౌకరు నాలుగు పూల మాలలు తెస్తాడు. మేళగాండ్రు మేళం వాయిస్తారు]

కలెక్టరు:- (నిశ్శబ్దంగా వుండండంటూ సంజ్ఞ చేస్తాడు! మేళాలు ఆగిపోతాయి)

ఈ దినం నా జన్మకు సుదినం! మంగపతిగారు నాకీ అవకాశం యిచ్చినందుకు నా జన్మ ధన్యమైంది.

ఈ నాడు నా చేతులద్వారా రెండు దివ్యవివాహాలు చేస్తున్నాను. మన సంఘం అనే వృక్షానికి వర్ణధర్మం అనేది

వేరుపురుసు. ఆర్థిక అసమత్వం అనేది వేరుపురుసు. సీటిని సమూలంగా నాశనం చేయాలంటే కులాంతర వివాహాలతే వీరు గుడు. దీనివల్ల కులద్వేషం అంతరిస్తుంది. ప్రత్యేకతా సమా పంచతై పోతుంది. హెచ్చు తెగ్గులు అంతరించి పోతాయి. సమానత్వం సిద్ధిస్తుంది. ప్రేమానుబంధాలు వ్యాప్తి పొందు తాయి.

కులాంతర వివాహాలవల్ల కట్నాలు కోరిన సరుకు సిద్ధ స్తారు. కట్నాలపీడ అంతరిస్తుంది.

సంసారాలు సాఫీగా సాగిపోతాయి.

అందరు తెలిసిప్రేమాలు ... స్త్రీ సంఘం సుఖంగా సాగిపోతుంది. ఒక పురుషునికి ఒక స్త్రీ గావాలి. ఆ స్త్రీ గుణగణాలు, ... చూడాలి. పైన కులమేమిటి? అర్థంలేని భావం! దానికి ప్రాధాన్యమిచ్చి చాలా అవకతవకలు చేస్తున్నాం. అందరు తలిదండ్రులూ యిక మీదట తెమసు ... గానీ-వేరేగానీ ఎవ్వరైనాసరే ... తెచ్చితమపిల్లలకు పెండ్లిచేసే మన స్వత్వం అలవరచుకోవాలి.

మన వివాహాలు చాలా దుర్వ్యయంతో సాగుతున్నవి. ఈనాటి వివాహాలు ఆదర్శంగా తీసుకుంటే దుర్వ్యయంనుండి తప్పుకో గలం!

ఇంతమాత్రం ఉపోద్ఘాతంతోనే ఈ వివాహాల నడుపు తున్నాను. (హారాలు అందిస్తూ వుంటారు)

(ప్రేక్షకులు జిజ్ఞాసతో చూస్తూవుంటారు)

(మంగళ తూర్యములు విజృంభిస్తాయి ఒక్కసారిగా)

[రాజా మహాలక్ష్మికి మహాలక్ష్మి రాజాను మాలలు వేయడం, మహేష్ కల్యాణికి, కల్యాణి మహేష్‌కి, మాలలు వేయడం జరుగుతోంది.]

(ప్రజానీకం ఆనందంతో చప్పట్లు చరచి కోలాహలం చేస్తుంది.)

మంగ:— (కలెక్టరుగారి చెవిలో మాట్లాడతాడు)

కలె:— (లేస్తాడు. మంగళతూర్యాలు ఆగిపోతాయి)

రంగారెడ్డిగారిని వధూవరుల ఆశీర్వించమనికోరుతున్నాను.

(ప్రేక్షకుల చప్పట్లు)

రంగా:— అధ్యక్షా! కలెక్టరు మహాశయా నూతన్న వధూవరులారా! ఈరో వృత్తాంతాన్ని చూచీ, మంగపతిగారి కార్య దీక్షని, సత్ప్రవర్తనలచూచీ, ఆదర్శాల ఆచరించే పట్టుదల నూ పిల్లవాళ్ళ యొక్కచూచీ నాలో చాలా మార్పు వచ్చింది. అందరిలోనూ యిట్లాంటి మార్పే వచ్చిందను కొంటాను. ఈ వధూవరుల నలుగురినీ నేను మనస్ఫూర్తిగా ఆయురారోగ్యైశ్వర్యాభివృద్ధిగా" ఆశీర్వదిస్తున్నాను. ఇక్కడ సమావేశమైన ప్రతివ్యక్తి కూడా అట్లాగే ఆశీర్వదిస్తున్నా రని భావిస్తున్నాను. ఒక్కవిషయం. (అందరూ ఉత్సు కతతో చూస్తారు) రేపు మధ్యాహ్నం ఇక్కడ సమా వేశమైన అందరికీ నా గృహంలో విందు. కలెక్టరుగారు సారథ్యం వహించాలని ప్రార్థన.

సత్య:- (హుషారుగా లేచి) ఓ! నిన్ననే! కాశీనాథరావుగారు వధూవరుల ఆశీర్వదిస్తారు!

కర:- నేనూ చాలాకాలం స్పర్థించాను. మాకులానికివున్న ఆధిక్యాన్ని చూస్తూచూస్తూ యెందుకు పోగొట్టుకోవాలన్న బుద్ధితో స్పర్థించాను. ఇటీవల యెక్కువగా యోజించవలసిన అవసరం గలిగింది, మాయింట్లో నాకూ, మా అమ్మాయిక్కీ అనుదినమూ జరుగుతూ వచ్చిన ఘర్షణ వల్ల, అసలు విషయాన్ని గురించి ఆలోచించాను. ఏ విషయంలోనూ—నేనుగానీ నా కులంగానీ, ఎవరికంటేనూ, ఏకులంకంటేనూ, అధికులంగామనీ, ఈ న్యూనాధిక్య భావాలు మనం స్వార్థంతో కల్పించి పెట్టుకున్న వేననీ ఏనాడో గ్రహించాను.

ఒక నెలలోగానే ఈ గ్రామంలో సవర్ణుల యిండ్ల ప్రక్కన అవర్ణులయిండ్లు వెలిశాయి. మొదట రెన్నాళ్లు యేదో యెబ్బెట్టుగా తోచిందిగాని అలవాటువల్ల యిపుడు మామూలయిపోయింది. ఇంతవరకూ దూరంగా వుంటూ వచ్చాం గాబట్టే, మనం ఒకరి కొకరం దూరమయ్యాం. దగ్గరయ్యాక అందరమూ దగ్గరే?

ఇపుడు హరిజనులు మాబావుల్లో మాతోపాటు నీళ్ళు తోడుకుంటున్నారు. అందరితోపాటు దేవాలయాల్లో పూజలు చేస్తున్నారు. అందరి యిండ్లల్లోనూ నీళ్ళు తాగడమూ యితర పనులూ ఏ భేదభావమూ లేకుండా చేస్తున్నారు. ఇపుడా భేదభావం నాలో బాగానశించింది.

ఆచారం సంప్రదాయాల్లో, అభిరుచుల్లో-మాకూ మంగపతిగారికీ అంత భేదం కనబడదు. ఏదోకొంత భేదం అన్నది అంతటావుంటుంది. ఒకకులం వారిలోనే-ఇంకా మాట్లాడితే ఒక యింట్లోవారిలోనే అభిరుచి భేదాలు కనిపిస్తు వుంటాయి. కాబట్టి అర్థంలేనికులవాదం వ్యర్థవాదం. నాకూతురు మహేష్‌వంటి వరుణ్ణి పొందినందుకు నేను గర్విస్తున్నాను. కట్నంబాధ తప్పించుకున్నాను. పైగా విద్యాధిక వరుడు! అంతకంటే మించి అమ్మాయికి నచ్చిన వాడు.

ఆహారవిషయంలో కాస్త భేదం వుండవచ్చు. అవన్నీ వ్యక్తిగతాలు. జీవత్పదార్థాన్ని తింటేనే జీవి బ్రతుక గలదు. కాబట్టి శాకాహార మాంసాహార భేదాలుగూడా నట్టి బూటకాలు.

నేనీ వధూవరులను ఆయురారోగ్యాభివృద్ధిగా చిత్తశుద్ధితో దీవిస్తున్నాను. రేపురాత్రి అందరికీ మాయింట్లో విందు (కూర్చుంటాడు)

రంగ:- పరమేశ్వరుడు దయామయుడు. ఈనాటిసభ ఎందుకో మీకు తెలుసు. చిరంజీవి రాజా శాసనసభకు పోటీలేకుండా ఎన్నికయి నందుకు మన అభివందనను కన్యాదానం మూలంగా చేయడం ముదావహమైన విషయం! ఇందు సమావేశమైన ప్రతి వ్యక్తి - ఈవూరుగానీ - యేవూరుగానీ - తాముగూడా వర్ణాంతర వివాహమే చేసుకుంటామనీ - చేస్తామనీ - దీక్షగైకోవాలి. హరిజనాభ్యుదయానికి చిత్తశుద్ధితో తోడ్పడతామని ప్రతిజ్ఞ తీసుకోవాలి.

ప్రతి జిల్లాలో కూడా సమాజసేవాధురంధరులైన మన కలెక్టరుగారివంటివారే కలెక్టరుగా సంఘం తక్షణమే సర్వసమత్వంతో అలరారగలదు.

ఈ నూత్నదంపతులను ఆయురారోగ్యాభివృద్ధిగా, సుపుత్రపుత్రికాప్రాప్తిరస్తుగా ఆశీర్వదిస్తున్నాను. మీరు కెల్లరూ ఆశీర్వదించండి. అసలు బల మంతా ఆశీర్వాచనంలోనే వున్నది.

ఇక్కడ సమావేశమైన అందరికీ నేను భోజనం ఏర్పాట్లు చేసివున్నాను. అందరూ భోంచేసి పోవలెను.

(నమస్కరిస్తారు)

రాజు:- ఒక చిన్న ప్రకటన! ఇకమీదట నా పేరు రాజా! అంతేగాని, రాజాబహద్దూరు కాదు. లోకాలు ఎంత త్వరగా పోతే అంత త్వరగా మనకులాభిమానం నశిస్తుంది. అంత త్వరగా సమత్వం వస్తుంది.

రాజామహాలక్ష్మమ్మలు }
కళ్యాణీమహేశ్వరులు } సభకు నమస్కరిస్తారు.

అందరూ వధూవరులకు జై, సదాచరణకు జై
మంగపతికి జై అంటూ వుండగా

(తెర)

సమాప్తం

శ్రీ కొండపల్లి ముద్రాశాల, రాజమండ్రి.